WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 03 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 155
పేజీలు: 08 | వెల: రూ.2:00




## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

పోస్టాఫీసులు, ఆర్‌బిఐ శాఖల్లో మార్పు
ఆర్‌బిఐ కీలక ప్రకటన

ముంబై,జూన్2(సాక్ష్యం): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల

మిగతా 2 లో..



## 11న వస్తా..

5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను
11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్

హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం

మిగతా 2 లో..

# రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు



- దేశవిదేశాల్లో తెలంగాణ వేడుకలు
- అసెంబ్లీలో జెండా ఆవిష్కరించిన స్పీకర్
- గన్‌పార్క్ వద్ద సిఎం రేవంత్ నివాళి
- శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని
- అమిత్ షా, చంద్రబాబు



హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మండలి ఆవరణలో జాతీయ పతాకాన్ని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, కోదండరాం తదితరులు పాల్గొన్నారు. శాసనసభ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇకపోతే దేశవిదేశాల్లోనూ తెలంగాణ అవతరణ వేడులు వైభవంగా జరిపారు. పలు దేశాల్లో ఎన్నారైలు వేడుకలు నిర్వహించారు. న్యూజిలాండ్ దేశంలోని ఆక్లాండ్‌లో ఆదివారం రాత్రి తెలంగాణ రాష్ట్రావతరణ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూజిలాండ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో తెలంగాణ కుటు-ంబాల వారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇండియన్ కాన్సులేట్ జనరల్ మోహన్‌కుమార్ సేథి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రవాస తెలంగాణ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అమర వీరుల కుటుంబాలకు నివాళులర్పించిన అనంతరం వేడుకలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ

మిగతా 2 లో..

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం

గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు

అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ

న్యూఢిల్లీ,జూన్2(సాక్ష్యం): అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు-






## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

జనగామ,జూన్2(సాక్ష్యం): ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో -

మిగతా 3 లో..

## ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

- మూసీ పునరుజ్జీవనకు అధికా ప్రాధాన్యం
- కిటాక్యూషు నగరాభివృద్ధిని పరిశీలించా
- జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్




హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): కితాక్యూషు నగరం ఎకోటౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నాం. కితాక్యూషు నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ-కితాక్యూషు సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్-కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ-కి ప్రయత్నిస్తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ

మిగతా 2 లో..



## అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా
- ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగాణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్‌రావు సవాల్

హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి

మిగతా 3 లో..



## నీట్ పీజీ 2025 పరీక్ష వాయిదా

త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని వెల్లడి

న్యూఢిల్లీ,జూన్2(సాక్ష్యం): నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉండగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలన్న నిర్ణయం కారణంగా ఈ వాయిదా జరిగింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. మే 30న సుప్రీం కోర్టు, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం వల్ల అసమానతలు ఏర్పడతాయని, అందుకే ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించింది.

మిగతా 2 లో..

## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ

పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ



హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రిశిషన్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, ఏడాదిన్న కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

మిగతా 3 లో..

# సంపాదకీయం

## విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండెల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్ట్రబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువుకోకూడదా? అన్న మౌలిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

## నీట్ పీజీ 2025 పరీక్ష వాయిదా

మొదటిపేజీ తరువాయి..



ఈ నిర్ణయం పరీక్షలో పారదర్శకత, సమానత్వాన్ని నిర్ధారించడానికి తీసుకోబడింది. అయితే, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణకు అవసరమైన అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేయడానికి కఇఊః‌ఁూకు సమయం కావాలని, అందుకే పరీక్ష వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడానికి దాదాపు 900 అదనపు పరీక్ష కేంద్రాలు అవసరం. ఈ కేంద్రాలను పారదర్శకంగా ఏర్పాటు- చేయడానికి సమయం కావాలని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కారణంగా, జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పీజీ 2025 సిటీ- ఇంటిమేషన్ స్లిప్ జూన్ 2న విడుదల కావాల్సి ఉండగా, పరీక్ష వాయిదా కారణంగా దీని విడుదల తేదీ కూడా మారుతుంది. అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొత్త పరీక్ష తేదీలు, సిటీ- ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డ్ విడుదల తేదీలను తెలియజేస్తామని పేర్కొంది. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, అధికారిక ప్రకటనల కోసం కఇఊః‌ఁూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. పరీక్ష తేదీ వాయిదా అయినప్పటికీ, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను కొనసాగించాలని సూచించారు. నీట్ పీజీ 2025 పరీక్ష భారతదేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్. ఈ పరీక్షను 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు రాయనున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

విశిష్టత, కళలు, సంప్రదాయాలు తదితర అంశాలపై ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. న్యూజిలాండ్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు కోడూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు- దేశంలో జరిగిన చారిత్రాత్మక సంఘటనల్లో ఒకటన్నారు. న్యూజిలాండ్ ప్రభుత్వం ప్రవాస తెలంగాణ వాసులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తోందని, వేడుకల నిర్వహణకు అనుమతులు ఇచ్చి సహకరిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అవతరణదినోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్‌పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలెంట్రీ-, 11 మంది కి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్ కు కాళోజీ పురస్కారం అందించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.




## ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

మొదటిపేజీ తరువాయి..

భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు- చేయడమే మా లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. ఎప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు- ఆయన తెలిపారు. ఎకో-టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు- తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృత దృష్టితో పనిచేస్తోందని చెప్పారు. అలాగే, తెలంగాణ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. మా విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి చూపుతున్నారు. జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారు. మీ సహకారంతో వారికి జపనీస్ నేర్పించే అవకాశాలపై పని చేస్తాం అన్నారు. ఇక హైదరాబాద్, కిటాక్యూషు మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ- ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. మీ నగరం చూపిన నాయకత్వం అభినందనీయం. కిటాక్యూషు అభివృద్ధి నమూనా, తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మన స్నేహం సుదీర్ఘంగా, అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయ విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.



## కెనరా బ్యాంక్‌లో భారీ చోరీ

### కుదువ పెట్టిన 59 కిలోల బంగారం మాయం

బెంగళూరు,జూన్2(సాక్ష్యం): కర్ణాటకలో భారీ చోరీ జరిగింది. కుదువపెట్టిన బంగారాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. ఆలస్యంగా ఈ వ్యవహారం బయటకు వచ్చింది. దీంతో ఖాతాదారుల్లో ఆందోళన నెలకొంది. విజయపుర జిల్లాలోని మంగోలిలో ఉన్న కెనరా బ్యాంకు బ్రాంచిలో దొంగలు పడి 59 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజలు బ్యాంకు రుణాల కోసం తాకట్టు పెట్టిన బంగారం చోరీకి గురైనట్లు- విజయపుర ఎస్పీ మీడియాకు వెల్లడించారు. మే 26న కెనరా బ్యాంకు మేనేజర్ ఈ అంశంపై ఫిర్యాదు చేసినట్లు- తెలిపారు. మే 23న సాయంత్రం బ్యాంకు సిబ్బంది తాళం వేసి వెళ్లారు. ఆ మరుసటి రెండు రోజులు మే 24, 25 తేదీల్లో (నాలుగో శనివారం, ఆదివారం) బ్యాంకు మూసి ఉంది. అయితే, మే 26న బ్యాంకు గుమస్తా వచ్చి క్లీన్ చేసేందుకు తెరవగా.. షట్టర్ తాళం కట్ చేసి ఉన్నట్లు- గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించాక దొంగలు చొరబడినట్లు తేలింది. మొత్తంగా 59 కిలోల బంగారం చోరీకి గురైనట్లు- బ్యాంకు అధికారులు నిర్ధారించారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఎనిమిది బృందాలను ఏర్పాటు- చేశామని ఎస్పీ వివరించారు. అయితే, చోరీ ఘటన మే 24, 25 తేదీల్లో రాత్రి జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తు న్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగు తోందని.. త్వరలోనే నిందితులను పట్టుకొని ఈ కేసును ఛేదిస్తామని పోలీసులు తెలిపారు.

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

మొదటిపేజీ తరువాయి..

విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు- ఇప్పటికీ చెల్లుబాటు- అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది.2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు- చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు- దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడు తున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ పక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఈ నోట్లను మార్చుకోవ డానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడించింది. ఇంకా తమ వద్ద ఈ నోట్లు ఉన్నవారు వీలైనంత త్వరగా వాటిని సరైన మార్గంలో మార్చుకోవాలని సూచించింది. నగదు పరిమితిని నియంత్రించేందుకు, నల్లధనం నిలుపుదల, క్లీన్ నోట్ల పాలసీ అమలు వంటి కారణాలతో 2023లో రూ.2 వేల నోట్లు- మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ఇవి చెలామణిలో ఉండకుండానే క్రమంగా బ్యాంకులు తిరిగి స్వీకరిస్తున్నాయి. ఆర్బీఐ ఈ పక్రియపై స్పష్టతనిచ్చిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఆలస్యం చేయకుండా మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## 11న వస్తా..

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం



జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు- తెలుస్తోంది.హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు

# పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ధి జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 9న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.



ఎందరో బలిదానాల ఫలం

# తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ బిజెపిదని అన్నారు. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లిందని కిషన్‌రెడ్డి అన్నారు.



## విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు

కరీంనగర్,జూన్2(సాక్ష్యం): విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు-బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తెల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో రేవంత్

# అగ్రగామి

మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.



## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది?

హైదరాబాద్,జూన్2(సాక్ష్యం): బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళు లర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే.. తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్నఅంటారని, గల్లీకీ వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె-క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్నట్లు- తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటు-ంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమర్శిస్తారు. తెలంగాణ ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారంలోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

సిద్దిపేట,జూన్2(సాక్ష్యం): బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.


**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT BANGALORE**
**BSNL Building, 4th Floor, Telephone House, Raj Bhavan Road, Bangalore-560001.**

Case No. O.A. No. 05/2024

**Between**
**IDBI Bank Limited**
Retail Recovery - RBG
No. 58, IDBI House, Mission Road,
Bangalore - 560 027. ..... Applicant
And
**Mr. Harshit Mohan & Others** ..... Defendants

**SUMMONS ISSUED UNDER RULE 23 (viii) OF DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 TO THE DEFENDANTS**

Whereas, the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for reovery of a sum of **Rs. 46,91,871/- (Rupees Forty Six Lakhs Ninety One Thousand Eight Hundred and Seventy One Only) as on 14.09.2023** together with current and future interest and other reliefs.

You are hereby require to show cause within 30 days from the date of publication of the summons/notice or on **16.07.2025 at 10.30 A.M.** in person or by Pleader / Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **17th Day of April 2025.**

**By order of the Tribunal,**
**Registrar**
**Debts Recovery Tribunal-II**
**Bangalore.**

To,
**1. M/s. Landstar Homes**
Partnership Firm,
Represented by Partners :
**a) Mr. K. Uma Malleshwara Reddy**
**b) Mrs. Lakshmi Rangaswamy**
No. H-108, Sriram Spurti, AECS Layout, Brookfields, Bengaluru-560037. **Defendant No. 3**
**2. Smt. K. Uma Maheshwara Reddy**
S/o. Mr. K. Veera Reddy
"Ravana", No. 330/2, 1st Cross, S.R. Layout, Murugesh Palya, Bengaluru-560017. **Defendant No. 4**
**3. Mrs. Lakshmi Rangaswamy**
W/o. Mr. Chennan Rangaswamy
No. H-108, Sriram Spurthi, AECS Layout, Brookfields, Kundalahalli, Bengaluru-560037. **Defendant No. 5**
**4. Mrs. R. Audilakshmi**
W/o. Mr. R. Pratap Kumar Reddy
Flat No. A-4, Samhita Ritz Apartment Rahath Bagh, Nagavarapalya, C.V. Raman Nagar Post, Bengaluru-560093. **Defendant No. 6**
**5. Mr. K. Parameshwara Reddy**
S/o. Sri Sundarama Reddy,
No. 2-2-140/A, Bloossom House, Adarsh Nagar Road, No. 1, Nagole, Hyderabad-500068. **Defendant No. 8**

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT BANGALORE**
**BSNL Building, 4th Floor, Telephone House, Raj Bhavan Road, Bangalore-560001.**

Case No. O.A. No. 07/2024

**Between**
**IDBI Bank Limited**
Retail Recovery - RBG
No. 58, IDBI House, Mission Road,
Bangalore - 560 027. ..... Applicant
And
**Sri. B. Rajendra Kumar & Others** ..... Defendants

**SUMMONS ISSUED UNDER RULE 23 (viii) OF DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 TO THE DEFENDANTS**

Whereas, the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks **Rs. 1,14,11,220/-** (Rupees One Crore Fourteen Lakhs Eleven Thousand Two Hundred and Twenty Only) as on 14.09.2023 together with current and future interest and other reliefs.

You are hereby require to show cause within 30 days from the date of publication of this summons/notice or on **16.07.2025 at 10.30 A.M.** in person or by Pleader / Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **17th Day of April 2025.**

**By order of the Tribunal,**
**Registrar**
**Debts Recovery Tribunal-II**
**Bangalore.**

To,
**1. M/s. MM Destiny Developers**
Partnership Firm
Represented By Its Partner:
Smt. Mridhula Jogi
No. 203, Kalpana Pride Homes, 9th Cross, Kodihalli, Bangalore-560008 **Defendant No. 2**
**2. Smt. Muni Manasa Gopuram**
W/o. Sri Naveen Kumar
Aged about 34 years, No. 2-2-1108/1/2, New Nallakunta, Hyderabad, Telangana-500044. **Defendant No. 3**

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT BANGALORE**
**BSNL Building, 4th Floor, Telephone House, Raj Bhavan Road, Bangalore-560001.**

Case No. O.A. No. 12/2024

**Between**
**IDBI Bank Limited**
Retail Recovery - RBG
No. 58, IDBI House, Mission Road,
Bangalore - 560 027. ..... Applicant
And
**Mr. Pushkar Bahri & Others** ..... Defendants

**SUMMONS ISSUED UNDER RULE 23 (viii) OF DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 TO THE DEFENDANTS**

Whereas, the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for reovery of a sum of **Rs. 33,08,627/-** (Rupees Thirty Three Lakhs Eight Thousand Six Hundred Twenty Seven Only) as on 29.09.2023 together with current and future interest and other reliefs.

You are hereby require to show cause within 30 days from the date of publication of this summons/notice or on **16.07.2025 at 10.30 A.M.** in person or by Pleader / Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **17th Day of April 2025.**

**By order of the Tribunal,**
**Registrar**
**Debts Recovery Tribunal-II**
**Bangalore.**

To,
**1. Mr. Pushkar Bahri**
S/o. Mr. Varinder Bahri
H.No. 488A, Ground Floor, Haridevipuri, Gautam Nagar, New Delhi-110049. **Defendant No. 1**
**2. Mrs. Vaishnavi Singh**
S/o. Pushkar Bahri
H.No. 488A, Ground Floor, Haridevipuri, Gautam Nagar, New Delhi-110049. **Defendant No. 2**
**3. M/s. Landstar Homes**
Partnership Firm
Represented by Partners :
a) Mr. Uma Maheshwara Reddy
b) Mrs. Lakshmi Rangaswamy
No. H-108, Sriram Spurti, AECS Layout, Brookfields, Bengaluru-560037. **Defendant No. 3**
**4. Mr. K. Uma Maheshwara Reddy**
S/o. Mr. K. Veera Reddy
"Ravana", No. 330/2, 1st Cross, S.R. Layout, Mrugeshpalya, Bengaluru-560017. **Defendant No. 4**
**5. Mrs. Lakshmi Rangaswamy**
W/o. Mr. Chennan Rangaswamy
# H-108, Sriram Spurthi, AECS Layout, Brookfields, Kundalahalli, Bengaluru-560037. **Defendant No. 5**
**6. Mrs. R. Audilakshmi**
W/o. Mr. R. Pratap Kumar Reddy
Flat No. A-4, Samhita Ritz Apartment, Rahath Bagh, Nagavarapalya, C.V. Raman Nagar Post, Bengaluru-560093. **Defendant No. 6**
**7. Mr. K. Parameshwara Reddy**
S/o. Sri Sundarama Reddy, No. 2-3-140/A, Blossom House Adarsh Nagar Road, Nagole, Hyderabad. **Defendant No. 8**

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT BANGALORE**
**BSNL Building, 4th Floor, Telephone House, Raj Bhavan Road, Bangalore-560001.**

Case No. O.A. No. 128/2024

**Between**
**IDBI Bank Limited**
Retail Recovery - RBG
No. 58, IDBI House, Mission Road,
Bangalore - 560 027. ..... Applicant
And
**Mr. Manish Kumar Pandey & Others** ..... Defendants

**SUMMONS ISSUED UNDER RULE 23 (viii) OF DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 TO THE DEFENDANTS**

Whereas, the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for reovery of a sum of **Rs. 50,68,686/- (Rupees Fifty Lakhs Sixty Eight Thousand Six Hundred Eighty Six Only) as on 2.12.2023** together with current and future interest and other reliefs.

You are hereby require to show cause within 30 days from the date of publication of the summons/notice or on **18.07.2025 at 10.30 A.M.** in person or by Pleader / Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **13th Day of May 2025.**

**By order of the Tribunal,**
**Registrar**
**Debts Recovery Tribunal-II**
**Bangalore.**

To,
**1. Smt. Asha Pandey**
W/o. Sri Manish Kumar Pandey
Flat No. 1119, 11th Floor, 1-Block Aditya Imperial Heights, Manjeera Pipeline Road, Hafeezpet, Hyderabad-500049. Andhra Pradesh. **Defendant No. 2**
**2. M/s. GVG Infrastructure Pvt. Ltd.**
Represented by its Directors
a) Mr. U.S.S.V. Prasad
b) Mr. Uma Maheshwara Reddy
No. 589, 3rd Floor, C Block, AECS Layout, Bengaluru-560037. **Defendant No. 3**
**3. Mr. U.S.S.V. Prasad**
# 589, 3rd Floor, C Block, AECS Bengaluru-560037. **Defendant No. 3(a)**
**4. Sri K. Nagaraju**
S/o. Sri G. Krishnappa **Defendant No. 4**
**5. Sri K. Manjunatha**
S/o. Sri G. Krishnappa **Defendant No. 5**
**6. Sri K. Ambharish**
S/o. Sri G. Krishnappa **Defendant No. 6**
**7. Sri N. Lokesh**
S/o. Sri G. Narayanappa **Defendant No. 7**
**Defendant No. 4 to 7 are residing at : No. 198, Dharmaraya Temple Main Road, Ramagondanahalli-Whitefield Road, Bangalore-560066.**

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT BANGALORE**
**BSNL Building, 4th Floor, Telephone House, Raj Bhavan Road, Bangalore-560001.**

Case No. O.A. No. 74/2024

**Between**
**IDBI Bank Limited**
Retail Recovery - RBG
No. 58, IDBI House, Mission Road,
Bangalore - 560 027. ..... Applicant
And
**Mr. Upender Prasad & Others** ..... Defendants

**SUMMONS ISSUED UNDER RULE 23 (viii) OF DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 TO THE DEFENDANTS**

Whereas, the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for reovery of a sum of **Rs. 44,19,709/- (Rupees Forty Four Lakhs Nineteen Thousand Seven Hundred Nine Only) as on 28.09.2023** together with current and future interest and other reliefs.

You are hereby require to show cause within 30 days from the date of publication of the summons/notice or on **18.07.2025 at 10.30 A.M.** in person or by Pleader / Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **13th Day of May 2025.**

**By order of the Tribunal,**
**Registrar**
**Debts Recovery Tribunal-II**
**Bangalore.**

To,
**1. M/s. Landstar Homes**
Partnership Firm
Represented by Partners :
a) Mr. K. Uma Maheshwara Reddy
b) Mrs. Lakshmi Rangaswamy
No. H-108, Sriram Spurti, AECS Layout, Brookfields, Bengaluru-560037. **Defendant No. 2**
**2. Mr. K. Uma Maheshwara Reddy**
S/o. Mr. K. Veera Reddy
"Ravana", No. 330/2, 1st Cross, S.R. Layout, Mrugeshpalya, Bengaluru-560017. **Defendant No. 3**
**3. Mrs. Lakshmi Rangaswamy**
W/o. Mr. Chennan Rangaswamy
# H-108, Sriram Spurthi, AECS Layout, Brookfields, Kundalahalli, Bengaluru-560037. **Defendant No. 4**
**4. Mrs. R. Audilakshmi**
W/o. Mr. R. Pratap Kumar Reddy
Flat No. A-4, Samhita Ritz Apartment, Rahath Bagh, Nagavarapalya, C.V. Raman Nagar Post, Bengaluru-560093. **Defendant No. 5**
**5. Mr. K. Parameshwara Reddy**
S/o. Sri Sundarama Reddy, No. 2-3-140/A, Blossom House Adarsh Nagar Road, Nagole, Hyderabad. **Defendant No. 7**

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT BANGALORE**
**BSNL Building, 4th Floor, Telephone House, Raj Bhavan Road, Bangalore-560001.**

Case No. O.A. No. 72/2024

**Between**
**IDBI Bank Limited**
Retail Recovery - RBG
No. 58, IDBI House, Mission Road,
Bangalore - 560 027. ..... Applicant
And
**Mr. Rishikesh Choudhury & Others** ..... Defendants

**SUMMONS ISSUED UNDER RULE 23 (viii) OF DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 TO THE DEFENDANTS**

Whereas, the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for reovery of a sum of **Rs. 35,97,541/- (Rupees Thirty Five Lakhs Ninety Seven Thousand Five Hundred Forty One Only) as on 28.09.2023** together with current and future interest and other reliefs.

You are hereby require to show cause within 30 days from the date of publication of the summons/notice or on **18.07.2025 at 10.30 A.M.** in person or by Pleader / Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted. Take notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **13th Day of May 2025.**

**By order of the Tribunal,**
**Registrar**
**Debts Recovery Tribunal-II**
**Bangalore.**

To,
**1. M/s. Landstar Homes**
Partnership Firm
Represented by Partners :
a) Mr. K. Uma Maheshwara Reddy
b) Mrs. Lakshmi Rangaswamy
No. H-108, Sriram Spurti, AECS Layout, Brookfields, Bengaluru-560037. **Defendant No. 2**
**2. Mr. K. Uma Maheshwara Reddy**
S/o. Mr. K. Veera Reddy
"Ravana", No. 330/2, 1st Cross, S.R. Layout, Mrugeshpalya, Bengaluru-560017. **Defendant No. 3**
**3. Mrs. Lakshmi Rangaswamy**
W/o. Mr. Chennan Rangaswamy
# H-108, Sriram Spurthi, AECS Layout, Brookfields, Kundalahalli, Bengaluru-560037. **Defendant No. 4**
**4. Mrs. R. Audilakshmi**
W/o. Mr. R. Pratap Kumar Reddy
Flat No. A-4, Samhita Ritz Apartment, Rahath Bagh, Nagavarapalya, C.V. Raman Nagar Post, Bengaluru-560093. **Defendant No. 5**
**5. Mr. K. Parameshwara Reddy**
S/o. Sri Sundarama Reddy, No. 2-3-140/A, Blossom House Adarsh Nagar Road, Nagole, Hyderabad. **Defendant No. 7**


# గో సంరక్షకులపై దాడులు దారుణం

సిద్దిపేట,జూన్2(సాక్ష్యం): హిందువుల మనోభావాలను గౌరవించాల్సిన ముస్లింలు గోవధ చేస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలో ఓ వర్గం చేతిలో గాయపడి చికిత్స పొందుతున్న బజరంగ్‌దళ్ నాయకులు రాజారాంను ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బక్రీద్ పండుగ వచ్చినప్పుడు దాడులు, గోవధ చేయడం ఆనవాయితీగా మారిందని చెప్పారు. ఈ దేశంలో మెజార్టీ ప్రజలు గౌరవిస్తున్న గోమాత విషయంలో వారు మానవత్వంతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎంతసేపు మర్యాదగా ఉన్నప్పటికీ కావాలని కొంతమంది వ్యక్తులు కవ్వింపు చర్యలకు పాల్పడటం సరికాదని చెప్పుకొచ్చారు. గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి సంఘటన జరిగిందని గుర్తుచేశారు. చట్టం ప్రకారం పోలీసులు వారి పని చేయాలని, ఒక వర్గానికి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు సరిగా విధులు నిర్వహించక పోవడంతోనే హిందూ సంఘాల నాయకులు గోవులను రక్షిస్తున్నారని తెలిపారు. హిందువులను చైతన్య పరుస్తున్న రాజారాంపై భౌతిక దాడి చేసేందుకు కొంతమంది ప్రయత్నించారని మండిపడ్డారు. వారే ముందుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఏమిటని... దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం రాజారాంకు భద్రత కల్పించాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. గత ఏడాది మెదక్‌లో బక్రీద్ పండుగకు 25 మంది హిందువులను రిమాండ్ చేసిన సంఘటనను ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది వ్యక్తుల మీద భౌతిక దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.


**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
**CIN : U65923K12010PIC039179**
**రిజిస్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | కేతిరి అనూష<br>కేత్రి రాజేందర్<br>/MHL00720023419/<br>వరంగల్ | A.C.C. మెటల్ షీట్స్ హౌస్ హెచ్ నెం. 17-342/9 పాతది), 17-342/11 (కొత్తది), 17-342/9 (పాతది) వార్డు నం. 17, మొత్తం విస్తీర్ణం 132.00 Sq.Yds లేదా 110.36 Sq Mts, భూపాలపల్లి గ్రామం, భూపాలపల్లి మండల్, జవహర్‌లాల్ కాలనీ, జయ శంకర్ భూపాలపల్లి మునిసిపాలిటీ, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా, PO. భూపాలపల్లి, తెలంగాణ, పిన్: 506169. తూర్పు - కేతిరి సుభాష్ ఇల్లు, పడమర - ఏకోసదనాథం ఇల్లు, దక్షిణం - నేతగాని మల్లయ్య ఇల్లు, ఉత్తరం - మున్సిపాలిటీ రోడ్ | 11-05-2025 | 16-05-2025 & రూ. 503449/- |
| 2. | కొట్టెపాక జీవన్ కుమార్<br>కొట్టెపాక వసంత<br>కొట్టెపాక వికాస్<br>NHL00720031833/<br>వరంగల్ | 389.00 చదరపు గజాలు లేదా 325.29 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ ప్రాపర్టీ బేరింగ్ హెచ్. నెం. 1-182తో ఉన్న ఇల్లు, ఇంచర్ల గ్రామం & గ్రామ పంచాయతీ, ములుగు మండలం, ములుగు జిల్లా, పి.ఓ. ఇంచర్ల, వరంగల్, తెలంగాణ, పిన్: 506352. తూర్పు - 12 అడుగుల G.P CC రోడ్, వెస్ట్ - R & B రోడ్, సౌత్ -కొట్టెపాక వసంత ఇల్లు, ఉత్తరం - ఎంపెల్లి రవి ఇల్లు. | 11-05-2025 | 16-05-2025 & రూ. 697937/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.
SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.
తేదీ: 3 జూన్ 2025 | ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**IN THE PUBLIC TRUSTS REGISTRATION OFFICE**
**GREATER MUMBAI REGION, MUMBAI.**
Dharmadaya Ayukta Bhavan, 1st Floor,
Sasmira Building, Sasmira Road, Worli, Mumbai 400030

PUBLIC NOTICE OF ENQUIRY
Change Report No. ACC/II/2281/2025
Filed by : Mr. Shaikh Taha Husain
In the matter of: KAMELAH
P.T.R. No. E-0021226 (Mumbai)

To,
All Concerned having interest :-
Whereas the reporting trustee of the above trust has filed a change report under section 22 of the Maharashtra Public Trusts Act, 1950 for bringing the below described property on the record of the above-named trust and an inquiry is to be made by the Ld. Assistant Charity Commissioner II, Greater Mumbai region, Mumbai viz.
Whether this property is the property of the trust And could be registered in the name of the above trust?

**Description of the property**
All that property being premises bearing Municipal No. 17-6-190, [(PTIN No. 1041702697), situated at Alawa Bibi, Dabeerpura, Hyderabad, TS, in the name of the trust valued at Rs. 1,14,95,776/- (Rupees One Crore Fourteen Lakh Ninety Five Thousand Seven Hundred Seventy Six only)
This is to call upon you to submit your objections, if any in the matter before the Ld. Assistant Charity Commissioner II, Greater Mumbai, region, Mumbai at the above address in person or by pleader within 30 days from the date of publication of this notice.
Whereas within the stipulated time if no objections are received then presuming nobody has got any objection to above inquiry and matter will be decided on its own merit.
Given under my hand and seal of the Hon'ble Joint Charity Commissioner, Maharashtra State, Mumbai.
**This 29th day of the month of May, 2025.**
SEAL
Sd/-
(IC) Superintendent - (J)
Public Trusts Registration Office
Greater Mumbai Region, Mumbai

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల జూన్ 02 (సాక్ష్యం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను చిట్యాల మండలంలోని వెలిమినేడు, ఎలికట్టే, నేరడ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిమినేడు పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ ఏనుగు రాఘమరెడ్డి, ఎలికట్టె గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి





లక్ష్మీనరసింహ, నేరడ గ్రామంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎందరో మహనీయులు మనకు ఆదర్శమని, వారి పోరాటపటిమను భవిష్యత్తు తరాలకు కూడా తెలిసేలా చాటి చెప్పాలని వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. అమరుల త్యాగాలను చూసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ స్వరాష్ట్రాన్ని ప్రకటించి యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, ఎలికట్టే పాల సంఘం చైర్మన్ గుత్తా యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, కొంపెల్లి వెంకటరెడ్డి, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, కారోబార్ ముషం శ్రీనివాస్, వెలిమినేడు మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, అధికారులు ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావం

చిట్యాల జూన్ 02(ప్రజా జ్యోతి):





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోనీ పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ, మండల పరిషత్, మున్సిపాలిటీ, పోలీస్ స్టేషన్ లలో జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో కృష్ణ నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ ఎన్ ధర్మ లు జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని, రాష్ట్ర సాధనలో ఎంతోమంది అమరులు ప్రాణత్యాగం చేశారని వారి ఆశయాల కనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, నాయబ్ తాసిల్దార్ విజయ, ఆర్ ఐ జానీ షరీఫ్, అదనపు ఆర్ఐ అమర్నాద్ రెడ్డి, మున్సిపాలిటీ మేనేజర్ నూజాహత్ పాతిమ, పలు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా మాసోత్సవాలు

చిట్యాల జూన్ 02(సాక్ష్యం న్యూస్)
11వ యోగ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుస్ డిపార్ట్మెంట్, చిట్యాల హెూమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా మాసోత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన యోగా కార్యక్రమం లో కమిషనర్ దండు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా ఆనందంగా ఉండాలంటే యోగా ఎంతో అవసరమని, యోగా సాధన, ధ్యానం చేయడం ద్వారా అనేక రోగాల నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తమ కార్యాలయంలో సిబ్బందిచే యోగా శిక్షణ చేయించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నుజహత్ ఫాతిమా చిట్యాల ఆయుష్ హెూమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ తయ్యిబా కౌసర్, సీనియర్ యోగ ఇన్స్ట్రక్టర్ కే భజరంగ్ ప్రసాద్, వైష్ణవి, ఫార్మసిస్ట్ సరిత, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

**12 నుంచి 41వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో అమలు**

**మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా**

**పండించిన రైతుల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

విజయవాడ,జూన్2(సాక్ష్యం):
పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు వెల్లడించారు. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో... ఆయన చేతుల మీదుగానే పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాటు్ల- చేస్తున్నట్లు- తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటు-చేయడం జరిగిందని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ ఛైర్మన్ గా అత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గౌరవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో



కళ్లారా చూశాం. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆ రోజు పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతలా వేధించింది అంటే... వారికి అనుకూలమైన మిల్లులకే ధాన్యం అమ్మాలని రైతులపై ఒత్తిడి తీసుకొచ్చారు. వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నా అక్కడికే వెళ్లి ఇవ్వాలని ఇబ్బందిపెట్టేవారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి నెలలు, సంవత్సరాల తరబడి డబ్బులు చెల్లించేవారు కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంక్షేమం పేరిట గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసింది. దాదాపు రూ.10 లక్షల కోట్లు- అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రూ.1674 కోట్లు- బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే ధాన్యం బకాయిలు రైతులకు చెల్లించాం. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రం కొనుగోలు చేయని విధంగా ఖరీఫ్, రబీలో కలిపి దాదాపు 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. దానికి సంబంధించి రూ. 12,400 కోట్లు- 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ వేశాం. ఒక్క కృష్ణా జిల్లాలోనే దాదాపు 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. మిగిలిన ధాన్యాన్ని కోనసీమ, ఏలూరు నుంచి ఓపెన్ మార్కెట్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకున్నాం. రైస్ మిల్లులకు రూ. 470 కోట్లు- బకాయిలు పెడితే ... కూటమి ప్రభుత్వం దూ. 360 కోట్లు- చెల్లించి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వారిని భాగస్వాములు చేశాం. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుందని రైతాంగం ఆందోళన చెందుతుంటే 5 కోట్ల 13 లక్షల గోతాలు ఇచ్చి రైతులను ఆదుకున్నాం. రైతులు ఏ మిల్లుకు అమ్ముకోవాలంటే ఆ మిల్లుకు అమ్ముకునేలా వెసులుబాటు- కల్పించాం. వాట్సాప్ ద్వారా ధాన్యాన్ని అమ్ముకునేలా సాంకేతికను తీసుకొచ్చాం. రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకూడదని రైతు సహాయక కేంద్రాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. వ్యవసాయ సిబ్బందిని క్షేత్ర స్థాయికి పంపించి భూసార పరీక్షలు నిర్వహిస్తున్నాం. వ్యవసాయాన్ని సాంకేతికతో అనుసంధానం చేసి దిగుబడి పెంచుతున్నాం. కాలువలను ఆధునీకరిస్తున్నాం. ఈ ఏడాది ప్రకృతి కూడా సహకరించడంతో 34 బస్తాలు పండించే రైతులు 60 బస్తాలు పండించారు. గ్రామాల అభివృద్ధి కోసం పల్లెపండుగ వంటి కార్యక్రమం తీసుకొచ్చాం. అలాంటి కార్యక్రమమే రైతుల కోసం తీసుకొస్తాం. ఇంటింటికీ రేషన్ పేరిట వైసీపీ ప్రభుత్వం రూ.1650 కోట్లతో 9360 ఎం.డి.యూ. వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటు-వంటి ప్రయోజనం కలుగలేదు. ఎం.డి.యూ. వాహనాలు ఎప్పుడు ఎక్కడికి వస్తాయో ఎవరికీ సరైనా సమాచారం ఉండేది కాదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో1.46 కోట్ల కుటు-ంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నాం. ప్రతి నెలా 1 నుంచి 15 తేదీలోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి. ఆదివారాల్లోనూ సరుకులు పంపిణీ చేస్తాం. ఆ సమయంలో ఎప్పుడైనా లబ్ధిదారులు రేషన్ తీసుకునే వీలుంటు-ంది. గతంలో వలే వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదు. వీలున్న సమయంలో రేషన్ దుకాణాల దగ్గరకు వెళ్లి సరకులు తెచ్చుకోవచ్చు. దివ్యాంగులకు, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిచేలా చర్యలు తీసుకున్నాం. కూటమి విజయానికి ఏడాది పూర్తవుతున్న తరుణంలో ఈ నెల 4వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నాం. సుపరిపాలనకు ఏడాది పేరుతో ఉదయం మహిళలు రంగవల్లులు వేసి కూటమి విజయాన్ని పండగలా చేసుకుంటారు. పీడ విరగడై ఏడాది పేరుతో యువత సాయంత్రం దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చి పండగ చేసుకుంటారని అన్నారు.

# తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను సృష్టించిన జగన్

## శాంతిభద్రతలకు ప్రమాదంగా గంజాయి బ్యాచ్
## జగన్ తెనాలి పర్యటనను పునరాలోచించాలి: నాదెండ్ల

విజయవాడ,జూన్2(సాక్ష్యం):
జగన్ ప్రభుత్వ హయాంలో తెనాలిని గంజాయి అడ్డగా మార్చేశారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఇప్పుడు వారే సంఘవిద్రోహ శక్తులుగా మారారని, దీంతో పోలీసులు సైతం మిమ్మల్ని ఆపలేరనే విధంగా గంజాయి బ్యాచ్ తయారైందన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మంగళవారం తెనాలిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనపై నాదెండ్ల మనోహర్ స్పందించారు. సోమవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెనాలిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని పర్యటన చేయాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. గతంలో తన స్నేహితుడి కుమారుడిని సైతం అడ్డుకొని దాడి చేశారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థి బహిరంగ సభలో ఐదు నిమిషాల్లోనే ఎన్నిక పూర్తయిపోతుందన్నారని.. ఈ గంజాయి బ్యాచ్‌ను చూసుకునే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. లా అండ్ ఆర్డర్ అంటే ఈ బ్యాచ్‌కు భయం లేకుండా తయారయిందని చెప్పారు. ఎన్నికల పోలింగ్ రోజు సుధాకర్ అనే వ్యక్తిని మీ పార్టీకి చెందిన గంజాయి బ్యాచ్ దాడి చేయడం నిజం కాదా? అని వైఎస్ జగన్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ సూటిగా ప్రశ్నించారు. అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకో వద్దంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు హితవు పలికారు. తెనాలి పర్యటనపై ఆలోచించుకోవాలని వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. గత ఐదేళ్లలో ఈ బ్యాచ్ ఎంత మందిని ఇబ్బంది పెట్టారన్నారు. ఇక తెనాలిలోని ఐతా నగర్‌లో ఎంతో మంది తల్లులు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. గంజాయి మత్తు ద్వారా ఎంతో మంది యువత చెడు మార్గం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి కోసం ఒక యువకుడు తల్లినీ కొట్టడానికి కూడా వెనకాడటం లేదన్నారు. వల్లభా పురం అనే గ్రామంలో గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని చెప్పారు. మీ హయంలో లా అండ్ ఆర్డర్ కోసం మీరు ఏమి చేశారంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా నిలదీశారు. తెనాలిలో పర్యటించి వైఎస్ జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో అమలాపురంలో కులాలు మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూసిన విషయాన్ని అప్పుడే మర్చిపోయారా? అంటూ వైఎస్ జగన్‌కు మంత్రి నాదెండ్ల మనోహర్ చురకలంటించారు.

## షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు కృషి

### ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్

అమరావతి,జూన్2(సాక్ష్యం):
రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ ఫ్లోర్ గల ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కుటుంబ సభ్యుల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాకు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు.. రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని పనిచేస్తానన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. రాష్ట్రం లోని దళితులందరూ కూటమి పాలనలో ఏంతో సంతోషంగా ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. గతంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసులు పెరిగాయన్నారు.. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు.. సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ కేఎస్ జవహర్ తెలిపారు. ముందుగా ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కేఎస్ జవహర్ ను నియమించటం దళితులందరికీ సంతోషదాయక మన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెస్ రాజు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా లు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డిప్యూటీ- డైరెక్టర్ బత్తుల జీవపుత్ర కుమార్, చైర్మన్ పి.ఎస్ ఎల్.ఎమ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినంధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరావు, పితాని సత్యారాయణ, ఎస్సీ మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని చైర్మన్ ను బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# కోవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలి

## అధికారులకు కృష్ణబాబు ఆదేశం

అమరావతి,జూన్2(సాక్ష్యం):
కొన్ని రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో కొవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి రోగ లక్షణాలతో ప్రభుత్వ సర్వజనాసుపత్రులకు వస్తున్న వారికి నియమాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. కొవిడ్ పరీక్షలు చేయడానికి అవసరమయ్యే విటిఎం(వైరల్ ట్రాన్స్‌మిషన్ మీడియా) కిట్లు-, ఆర్ ఎన్ఎ ఎక్స్ట్రాక్షన్ కిట్లు- మరియు ఆర్‌టిపిసిఆర్ కిట్ల లభ్యతపై శ్రీ కృష్ణబాబు వాకబు చేశారు. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తిపై వెలగపూడిలోని ఏపి సచివాలయంలో ఆయన సోమవారం నాడు సమీక్షించారు. పరిస్థితిని బట్టి కొవిడ్ పరీక్షలు పెంచే దిశగా రోజుకు వెయ్యి మందికి పరీక్షలు చేసేందుకు తగు చర్యల్ని చేపట్టాలని శ్రీ కృష్ణబాబు ఆదేశించారు. పాత జీజీహెచ్ లలో రోజుకు 100 చొప్పున, కొత్త జీజీహెచ్ లలో రోజుకు 50 చొప్పున పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్లు- ఏర్పాటు- చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ మేరకు నెల రోజులకు అవసరమయ్యే కిట్లను ఏర్పాటు- చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ



జీజీహెచ్ లలో ఉన్న విఆర్‌డియల్ పరీక్షా శాలలు, ఆక్సిజన్ ఎ÷-లాంట్లను అవసరాల మేరకు అందుబాటు-లో ఉండేలా ముందస్తు చర్యల్ని తీసుకోవాలని శ్రీ కృష్ణబాబు సూచించారు. ఈ సమావేశంలో వివిధ రకాల పరీక్షా కిట్లు, పిపిఇ (పర్సనల్ ప్రొటక్షన్ ఎక్విప్‌మెంట్), మందులు, వెంటిలేటర్లు మరియు ఎన్95 మాస్కుల లభ్యతను సమీక్షించారు. ప్రస్తుతం 2 లక్షలకు పైగా అందుబాటులో ఉన్న పిపిఇ కిట్లు-, 60 వేలకు పైగా అందుబాటులో ఉన్న విటిఎం కిట్లను అవసరాల మేరకు వివిధ జీజీహెచ్ లకు అందజేయాలని ఆయన సూచించారు. వివిధ రాష్ట్రాల్లో కొవిడ్ వ్యాప్తి, రోజువారీ పరీక్షల తీరును నిశితంగా గమనించాలని, రాష్ట్రంలో గత పది రోజులుగా బయటపడ్డ కొవిడ్ కేసుల వైనాన్ని విశ్లేషించాలని ఆయన ఆదేశించారు. సంబంధిత విభాగాలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎటు-వంటి పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుత తరుణంలో జీజీహెచ్ లలో అవసరాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, పరిస్థితిని బట్టి ఇతర ప్రభుత్వాసుపత్రుల్లో ఈ ఏర్పాటు- చేయాల్సి ఉంటుందని కృష్ణ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్, ఎపిఎంఎస్ ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ వి.గిరీశ, డిఎంఇ డాక్టర్ నరసింహం, డియస్‌హెచ్ డాక్టర్ ఎ.సిరి, డిపి హెచ్ డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

## భూకేటాయింపులపై ఆరోపణలు రుజువు చేయండి

### వైకాపా నేత జగన్‌కు లోకేశ్ సవాల్

అమరావతి,జూన్2(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంత్రి లోకేశ్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ ఎక్స్‌లో సవాల్ విసిరారు. వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి.

# నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం

**నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు**

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు, రైతులకు విత్తనాలు పంపిణీలో**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలదారు కే. కేశవరావు**

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 2 జూన్:
మెదక్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా . ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలదారు కే. కేశవరావు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి,హౌసింగ్ పీడీ మాణిక్యం, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తో కలిసి రైతులకు,విత్తనాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి ప్రొసీడింగ్స్ అందజేశారు

సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రైతులకు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది .నాణ్యమైన విత్తనంతో సమృద్ధిగా పంటలు పండించి తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలనే మహోత్తర లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో 8 మంది రైతులకు విత్తన కిట్లు అందజేయడం జరిగింది. విత్తుకొద్దీపంట అనే నానుడిని నిజం చేస్తూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ప్రారంబించింది.మెదక్ జిల్లాలోని 21 మండలాల్లోని ప్రతి రెవెన్యూ గ్రామానికి నాణ్యమైన వరి పెసర విత్తనాలు పంపిణీ చేశాయి. కార్యక్రమం ఉద్దేశం , అమలు ఈ విత్తనాల పంపిణీ కేవలం విత్తనాలు ఇవ్వడమే కాదు, దీని వెనుక పటిష్టమైన ప్రణాళిక ఉందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో నుండి ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి విత్తనాలను అందజేయడం జరుగుతుంది. తెలిపారు.
ఈ రైతులు తమ పొలాల్లో విత్తనాలను పండించి, తద్వారా పండిన విత్తనాన్ని ఇతర రైతులకు చేరవేసేలా ఒక బృహత్తర కార్యక్రమం రూపొందించబడింది. ఇది విత్తనాలభ్యతను పెంచడం కాకుండా నాణ్యమైన విత్తనంపై అవగాహన కల్పించడానికి దోహదపడుతుంది. శాస్త్రవేత్తల పర్యవేక్షణ సలహాలు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పండించిన పంటను పర్యవేక్షించడానికి ప్రతి మండలానికి ఒక శాస్త్రవేత్తలు నియమించారు. ఈ శాస్త్రవేత్తలు పంట పొలాలను సందర్శించి రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తారు.
దీనివల్ల రైతులు ఎదుర్కొనే తక్షణ పరిష్కారం లభిస్తుందని అంతేకాకుండా ఒక క్షేత్ర దినోత్సవం కూడా నిర్వహించడం జరుగుతుంది. ఇది రైతులు అనుభవాలను పంచుకోవడానికి నిపుణుల నుండి మరింత తెలుసుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వుల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశామని చెప్పారు.
ఈరోజునుండి 06వ తేదీ వరకు లబ్ధిదారులకు వారి ఇంటికి ప్రొసీడింగ్స్ అందజేయబడతాయన్నారు.
ప్రొసీడింగ్స్ పొందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే ఇండ్లు మొదలు పెట్టుకుని త్వరితగతిన పూర్తి చేసుకున్నట్లయితే డబ్బులు మంజూరు అవుతాయన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ,వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు**

కోదాడ జూన్ 2 (సాక్ష్యం)
కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా దినోత్సవ సందర్భంగా సంఘం కార్యాలయం నందు సంఘం గౌర అధ్యక్షులు అయిన నలజాల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగరేసినారు. ఈ సందర్భంగ వారు పమాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర




ఆవిర్భా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, రైతులకు సంఘ సభ్యులకు మరియు యర్రవరం ,రామలక్ష్మీపురం, భీక్యా తండ రైతుల అందరికి శుభాకాంక్షలు తెలియజేసిన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర రైతాంగం వ్యవసాయాన్ని ఒక పండుగ లాగ పని చేస్తూ దేశంలోని తెలంగాణ రాష్ట్ర ఓరి పండించే రాష్ట్రాలలో దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నదని ఆయన వ్యక్తం చేసినారు రైతాంగానికి 24 గంటలు కరెంట్ ఉచితంగా ఇస్తూ ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి ఘనత గూడ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుంది అదేవిధంగా రైతు భరోసా ఇస్తూ గింజను రైతుల నుండి కొనుగోలు చేస్తూ మద్దతు ధర చెల్లిస్తూ రైతాంగానికి ఎంతో ఈ తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం మేలు చేస్తూ ఉన్నదని ఆయన తెలిపారు, సంఘం ఉధ్యక్షులు కొప్పుల సుబ్బాష్ రెడ్డి మరియు సంఘ డైరెక్టర్ మందాది శీను , అన్నెం రవీందర్ రెడ్డి, గుగులోతు రవి , వల్లెపు సుదర్శన్ సంఘ రైతులు సంఘ కార్యదర్శి హుస్సేన్ పాల్గొన్నారు.

## జిల్లాలో 03 లక్షల 850 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

- 65,716 రైతులకు గాను 599 కోట్లు
- రైతుల ఖాతాల్లో డబ్బులు జమ
- 350 సెంటర్లలో కొనుగోలు పూర్తి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 2 జూన్:
జిల్లాలో 03 లక్షల 850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని 65,716 మంది రైతులకు577 కోట్ల రూపాయలు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం



క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం సంచుల్లో నింపే విధానం, వడ్ల బస్తాల తరలింపు ప్రక్రియను తనిఖీ చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఇప్పటివరకు మూడు లక్షల 850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసుకుంటూ 65,716 మంది రైతులకు గాను 599 కోట్లు రైతులు ఖాతాల్లో జమచేసి ఆర్థిక లాభం చేకూర్చామని తెలిపారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను అందుబాటులో పెట్టుకొని వడ్ల సంచుల ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వారం రోజుల్లో కొనుగోలు పూర్తి కావస్తుందని తెలిపారు కొనుగోళ్ల విషయంలో రైతులు అపోహలకు గురికావొద్దని, తడిసిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగరవేసిన కాంగ్రెస్ నాచారం డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 2.. నాచారం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ ఎగురవేశారు. అనంతరం ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో పాల్గొన్న నాచారం నాయకులను సన్మానించడం జరిగింది. జేఏసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధా కృష్ణ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. సన్మానం అందుకున్న వారిలో పచిమట్ల భాస్కర్ గౌడ్, ఎండి. ఆశు, రాజు గౌడ్, బిస కృష్ణ గౌడ్, ఎమ్మార్పీఎస్ అంజి, మధు ముదిరాజ్, కనుకుంట్ల విజయ్ కుమార్, గద్ద యుగేందర్ మల్కారీ అశోక్ బాబు ఉన్నారు. అతిథులుగా రాంకోటేశ్వర రావు, ప్రేమ్ కుమార్, కనకమేడల రాంబాబు, జేఏసీ సంపత్, టీచర్ అమరేందర్, పటేల్ కృష్ణ రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బొల్లం చంద్ర మౌళి, రామ కృష్ణ రెడ్డి, నాగారం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్.. బహుపరేషాన్

**- కాలం చెల్లిన వాహనాల ఉపయోగం**

**- మురాయిస్తున్న సరఫరా వాహనాలు**

**- డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహన చోదకులు**

**- భూమి పాలవుతున్న రేషన్ బియ్యం**

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :
అన్నం పరబ్రహ్మ స్వరూపం, కోట్ల ఆస్తులు ఉన్న,ఖరీదైన వాహనాలు ఉన్న ఆకలేసినప్పుడు పట్టెడన్నమే ఆకలిని తీర్చుతుంది. అలాంటిది పేద ప్రజలు తమ కడుపు నింపుకోవడానికి ఉపయోగించే బియ్యం కనీస నిబంధనలు పాటించకపోవడంతో భూమి పాలవుతుంది. సరియైన సంచులను ఉపయోగించకపోవడంతో ఒకచోటు నుండి మరొక చోటుకి రేషన్ బియ్యం బదలాయింపులో దారి పొడవున సంచులలో నుండి బియ్యం కారు తోనే భూమి పాలవుతుంది. ఇదిలా ఉంటే ఎమ్మెల్యేస్ పాయింట్ నుండి వివిధ గ్రామాలకు సరఫరా చేసే రేషన్ బియ్యానికి ఉపయోగించే వాహనాలు కాలం చెల్లినవి కావడంతో నిత్యం ఎక్కడో ఒకచోట మురాయిస్తూనే ఉంటున్నాయి. హామీ తుమీగా కాంట్రాక్టర్ కాలం చెల్లిన వాహనాలను ఉపయోగిస్తూ రేషన్ షాపులకు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. నిత్యం రోడ్లపై




రుయ్ రుయ్మంటూ భారీ లోడుతో తిరిగే కాలం చెల్లిన వాహనాలు జనాలు తిరిగే రోడ్ల నుండి ప్రయాణిస్తున్నప్పుడు బ్రేక్ వేయాల్సి వస్తే బ్రేక్ వేసిన ఐదు మీటర్ల దూరం వరకు కూడా ఆగే పరిస్థితిలో లేకుండా ఫిట్నెస్ లేని స్థితిలో ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ వాహనాలను నడిపే డ్రైవర్లు ఇలాంటి వాహనాలు నడిపే అర్హత లేని వారిని కాంట్రాక్టర్ ఉపయోగిస్తూ తూతూ మంత్రంగా తమ పనులను కానిస్తున్నారు. పట్టమని 18 సంవత్సరాలు కూడా లేని వారిని వాహనాలు నడిపేందుకు ఉపయోగిస్తుండగా లైసెన్స్ చూపమని అడిగిన జర్నలిస్టులకు ఆ వాహనాన్ని అక్కడే వదిలివేసి వెళ్లిన సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏనాడూ కూడా రేషన్ సర్వరకు ఉపయోగించే వాహనాలకు ఫిట్నెస్ ఉందా లేదా అని తనిఖీలు చేయకపోవడం విడ్డూరంగా మారింది. ప్రభుత్వం కేటాయించిన రేషన్ బియ్యం ని సరఫరా చేస్తున్నాయి కదా అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయకపోవడం ద్వారా ప్రమాదాలు చోటుచేసుకోనున్నాయి. రేషన్ సరఫరాకు ఉపయోగించే బస్తాలు కొంచెం నాణ్యత కలిగిన వాటిని ఉపయోగిస్తే విలువైన రేషన్ బియ్యం రోడ్డు పాలు కాకుండా ఉంటాయని పలువురు బాధను వ్యక్తం చేస్తున్నారు. దోసెడు గింజలను పండించడానికి రైతు మూడు నెలల పాటు కష్టపడితే వచ్చే దోసెడు బియ్యం, పేదవాడికి ఆ దోసెడు బియ్యమే ఒక పూట కడుపు నింపుతుంది అలాంటి ఎన్నో దోసిల్ల బియ్యం రోడ్డు పాలు అవుతుంటే పేద ప్రజల నోటికాడి కూడు భూమి పాలు అవుతున్నట్లుగా మారింది. ఇకనైనా అధికారులు స్పందించి రేషన్ బియ్యం భూమి పాలు కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## బిజెపి అద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నర్సంపేట జూన్ 2 (సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట నియోజకవర్గంలో బిజెపి అద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నర్సంపేట బిజెపి కార్యాలయంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష అరువది ఏళ్ల ఆరాటం ప్రజల ఆత్మగౌరవ పోరాటం తెలంగాణ అమరవీరుల పోరాటం ఫలితంగా కీర్తిశే,చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వంటి ఎందరో మహోనీయులు యోగ దానంతో స్వరాష్ట్రమై పులకించిన పుడమి తల్లి నా తెలంగాణ అని అన్నారు.
ఎన్నో పోరాటాలు మరెన్నో ప్రాణ త్యాగాలు బతుకు కోసం అలుపెరగక సాగిన సమరంలో శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం మరెందరో విద్యార్థుల పోరాటంతో అవతరించిన రాష్ట్రం అని ,అమరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న),శీలం సత్యనారాయణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అనూష - అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, జిల్లా యువ మోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, నూనె రంజిత్,చిలువేరు అన్వేష్, బిజెపి ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, తాళ్లపల్లి రాము, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్ కుమార్, బిజెపి కార్యదర్శులు సామల ప్రవీణ్ కుమార్,చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి తౌటమ్ నిశాంత్, బిజెపి నాయకులు ముత్యాల శ్రీనివాస్,రాజు, తప్పెట్ల సతీష్, రాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# దేశంలో ఎక్కడా లేనివిధంగా మన ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నాము

### (6) గ్యారంటీలు అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుంది

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 (సాక్ష్యం న్యూస్):
దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం, నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం



కట్టుబడి పని చేస్తుందన్నారు, ఆయన మరిపెడ మండల కేంద్రంలో జూన్ రెండవ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలు పంపిణీ, పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఇందిరమ్మ రాజ్యం కట్టుబడి ఉందని ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు, పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ప్రభుత్వం 5 లక్షల మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి పక్కా గృహాలను నిర్మించడం జరుగుతుంది అని అన్నారు, గత ప్రభుత్వంలో అనేక భూ సమస్యలు ఉండేవి అని ఆ సమస్యలను పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం మన ప్రభుత్వం నూతన రెవెన్యూ ఆర్ఓఆర్ చట్టం ప్రవేశ పెట్టడం జరిగింది అని దాని ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయమైన వేగమైన భూ సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాలను స్వీకరించడం జరిగింది అని రేపటి నుండి జూన్ 20 వరకు పూర్తిస్థాయిలో గ్రామ రెవెన్యూ సభలు నిర్వహించి ప్రజల యొక్క భూ సమస్యల వివరాలను సేకరించి పరిష్కరించడం కోసం కృషి చేస్తుందన్నారు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుంది అన్నారు, యువతకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ యువత సన్మార్గంలో నడవడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణను ప్రారంభించడం జరిగిందని, ఉద్యోగార్దులను 20వేల సంస్థలను 10 లక్షల వృత్తి నైపుణ్య కోర్సులను నమోదు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఇందిరా సౌర గిరిజన వికాసం, సన్న బియ్యం, రైతు బీమా, రైతు పంట రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, చెంచుల కు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త



రేషన్ కార్డు మంజూరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, తదితర పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా అమలు చేయడం జరుగుతుంది అన్నారు, అనంతరం పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను సన్మానించారు, ఇందిరమ్మ మోడల్ ఇల్లును సందర్శించారు, మరిపెడ మున్సిపల్, రూరల్ పరిధిలోని అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా మహబూబాబాద్ జిల్లా పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో వచ్చినందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు, స్వచ్ఛత పారిశుద్ధ్యం పై సభకు వచ్చిన వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సభను ఉద్దేశించి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల అమలు తదితర అంశాలపై మాట్లాడారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సంబంధిత గృహ నిర్మాణం, వ్యవసాయ, రెవెన్యూ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ.. కోటి రతనాల వీణ

### శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి,జూన్2(సాక్ష్యం): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ అన్నారు. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు- దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

## ప్రజలు సుఖంగా ఉండడం బాబుకు ఇష్టం లేదు

### ఇంటింటికీ రేషన్ సరఫరా ఎత్తివేతపై కారుమూరి

ఏలూరు,జూన్2(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో ఉండటం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విమర్శలు గుప్పించారు. ఇంటికి వెళ్ళి రేషన్ అందించే పద్ధతి తీసేయడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజ్ ది షిప్ ను స్టాక్ ది షిప్ గా మార్చేశారని రేషన్ బియ్యం కోసం వెళ్లి వృద్ధురాలు మరణించిన ఘటన తమను తీవ్రంగా కలిచి వేస్తుందన్నారు. ఏడాది కాలంలో ఒక్కరినైనా రేషన్ వ్యాన్ నిర్వాహకులు అక్రమాలకూ పాల్పడ లేదని, ఏజెన్సీ లో రేషన్ బియ్యం కోసం గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మాజీ మంత్రి కారుమూరి పేర్కొన్నారు.అయితే, గెలిచిన వెంటనే ప్రగల్భాలు పలికిన మంత్రులు.. ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వటం లేదని కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. డోర్ డెలివరీ వ్యాన్లను కొనసాగించాలి, ఆ సిబ్బందికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంక్రాతి, దీపావళి రెండింటిని మరచిపోయిన ప్రజలు.. జూన్ 4న వెన్నుపోటు- దినోత్సవం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు.

## దశాబద్దాల అనుభం ఏమైంది బాబూ

### కూటమి ఏడాది పాలనపై జగన్ పోస్ట్

గుంటూరు,జూన్2(సాక్ష్యం): చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయని అంటూ ఒక పోస్ట్ చేశారు.

## రాజధానికి మరో 40వేల ఎకరాలు అవసరం

### అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ విలేజీ నిర్మాణం
### సిఆర్డిఏ సమీక్షలో చర్చించిన సిఎం చంద్రబాబు
### వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

అమరావతి,జూన్2(సాక్ష్యం): రాజధాని అమరావతిలో ఎయిర్‌పోర్ట్ సహా స్మార్ట్ ఇండస్ట్రీస్‌అంతర్జాతీయ క్రీడా నగరం కోసం 34 వేల ఎకరాల భూ సమీకరణ సరిపోదని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. ప్రజాభిప్రాయంతోనే భూ సమీకరణ నిర్ణయం తీసుకోవాలనుకున్నామని పేర్కొన్నారు. పెదకూరపాడు పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపామన్నారు. 24 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు అంగీకారం తెలిపారని ఆయన వివరించారు. ఇప్పటి వరకు భూ సమీకరణ నిబంధనలు 217 చ.కి.మీ వరకే ఉందని చెప్పారు. సోమవారం అమరావతిలో 48వ సీఆర్‌డీఏ సమావేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి పి. నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. భూ సమీకరణ నిబంధనల పరిధి పెంచేందుకు సీఆర్డీఏ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కొత్తగా సేకరించే 40వేల ఎకరాలు అభివృద్ధి చేయాలంటే.. నిధుల సమీకరణకు మరో 2, 3 వేల ఎకరాలు అవసరమవుతుందని చెప్పారు. ఎకనామిక్ యాక్టివిటీ పెరగాలంటే అధిక ల్యాండ్ అవసరమవు తుందని అన్నారు. జగన్ అసెంబ్లీలో తొలుత 30 వేల ఎకరాలు కావాలని.. ఇటీ-వల 500 ఎకరాలు చాలని అన్నారని ఈ సందర్భంగా మంత్రి నారాయణ గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్ వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరో 40 వేల ఎకరాలు అవసరం అవుతుందని అథారిటీ- సమావేశంలో నిర్ణయించాం అని మంత్రి నారాయణ అన్నారు . రైతుల అంగీకారాన్ని తీసుకుని ల్యాండ్ పుల్లింగ్ జరుగుతుందని తెలిపారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం ఐదు వేల ఎకరాల్లో నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం.. 2500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తాయని అన్నారు. వీటితో పాటు- 2500 ఎకరాలకు స్పోర్ట్స్ విలేజ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని నారాయాణ పేర్కొన్నారు.
అయితే, ల్యాండ్ పుల్లింగ్ నా లేక అక్విజషన్ చేయాలా అన్నదానిపై అభిప్రాయ సేకరణ చేయమని స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పామని మంత్రి నారాయణ తెలిపారు. వీలైనంత వరకు ల్యాండ్ పుల్లింగ్ చేయాలని అనుకుంటు-న్నాం.. 36 వేల ఎకరాలు పుల్లింగ్ లో ఇవ్వడానికి రైతులు అంగీకరించినట్టు- స్థానిక ఎమ్మెల్యేలు తెలిపారన్నారు..

## రోజుకు రెండు వందల ఇళ్ల నిర్మాణం

అమరావతి,జూన్2(సాక్ష్యం): రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గృహాలను ప్రతీ రోజు రెండు వందలు గృహాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులును ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణం లో ఉన్న గృహాలు, ఇతర అంశాలు పై సోమవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులుతో సుదీర్ఘంగా సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్, గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు. గృహనిర్మాణ శాఖకు చెందిన అసిస్టెంట్ ఇంజినీర్లు ప్రతీ రోజు కచ్చితంగా లేఔట్ లను సందర్శించి గృహాలను పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని, ఎక్కడైతే సచివాలయం కు చెందిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లు- సహకరించక పోతే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి సూచించారు. నిర్మాణ సామాగ్రి లబ్ధిదారులకు అందుబాటు- లో ఉంచాలని, నిర్మాణ సామాగ్రిని సమీకరించటానికి అసిస్టెంట్ ఇంజినీర్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పూర్తి కానీ గృహాల నిర్మాణాల దగ్గర గృహనిర్మాణ శాఖ సిబ్బందికి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల మధ్య సమన్వయం ఉండాలని, జిల్లా అధికారులు అందరు నిర్మాణాల పురోగతి పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి తెలియచేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గృహాలను 2026సంవత్సరం మార్చి నాటికి పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు సిబ్బంది పనిచేయాలని మంత్రి పార్థ సారథి ఆదేశించారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న గృహాల పురోగతిని వివరించారు.

# పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

- **కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు**
- **మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం**
- **ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది**
- **పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ**
- **కొల్లేరుపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి,జూన్2(సాక్ష్యం): పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్థారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు-వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు-దలగా ఉన్న కూటమి



ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే పక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు- పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు- ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు- అధికారులు, డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

# రాష్ట్రంలో నియంత పాలన

- **ఆటవిక పాలనతో ప్రజల బెంబేలు**
- **అక్రమ కేసులతో భయభ్రాంతులు సృష్టించే యత్నం**
- **రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ పోలీస్ వ్యవస్థ దుర్వినయోగం**
- **నందిగం, కాకాణి, వల్లభనేనిల అరెస్ట్‌లు దారుణం**
- **నందిగం సురేశ్‌ను జైలులో పరామర్శించిన సజ్జల**

గుంటూరు,జూన్2(సాక్ష్యం): ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిమండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను మాజీమంత్రి రాంబాబుతో కలసి ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్ట్‌లు చేయించడం ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణామాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతిమయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు- వ్యవహరిస్తే ప్రజలకు



రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు- కలిగిస్తాయన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నారు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ- వారెంట్‌తో సిద్ధంగా ఉన్నారు. ఎటు-వంటి ఆధారాలు లేకుండా ఒక స్క్రిప్ట్ ను సిద్ధం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం పోలీసులను వినియోగించుకోవడం మొదలుపెట్టడంతో మొత్తం పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. దానికి నిదర్శనమే తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు సీఐ స్థాయి అధికారులే లాఠీలతో హింసించడం. ఎక్కడో ఆటవిక రాజ్యం ఉన్న దేశాల్లో ఇటు-వంటి సంఘటనలు జరుగుతాయని తెలుసు. కానీ ప్రజాస్వామిక వ్యవస్థలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, న్యాయస్థానాలు చేసే విచారణను, నేర నిర్ధారణను, శిక్షను కూడా తామే అమలు చేస్తున్నారు. అలాంటప్పుడు ఇక న్యాయ వ్యవస్థ ఎందుకు ఉన్నట్లు మొత్తం రాజకీయ నాయకత్వం ఇచ్చిన దన్నుతో పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర సీఎం, ఆయన కుమారుడు స్వయంగా రెడ్‌బుక్ పాలనను సాగిస్తున్నామని బహిరంగంగా ప్రకటించి, దాని ప్రకారం పనిచేసిన వారికే రివార్డులు ఉంటాయని చెప్పడం వల్లే ఇటు-వంటి దారుణమైన పరిణామాలు జరుగుతున్నాయి. దీనినే కొనసాగితే సమాజంలో అరాచకం ప్రబలుతుంది. సామాన్యుడు బతకడమే కష్టమవుతుందన్నారు. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. దానిపై ఇద్దరు ఎమ్మెల్సీలు, కాకాణి కుమార్తె జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెడితే వారిపైన కూడా కేసులు పెట్టడం చూస్తుంటే, ఇక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానమే కలుగుతోంది. ఇటు-వంటి దుష్ట సంప్రదాయం తమను కూడా చుట్టు-ముడుతుందనే ఆలోచన చంద్రబాబుకు కలగడం లేదు. చట్టాలను పక్కకుపెట్టి, ఒక మాఫియా సైన్యాన్ని వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటు-వంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్క్రిప్ట్ సిద్ధం చేయడం, దానికి అనుగుణంగా అరెస్ట్‌లు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు. ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్ట్‌లపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో తయారు చేసుకుంటు-న్నారు. తాము చెప్పినట్లు- వినని వారిని వీఆర్‌కు పంపడం, సస్పెండ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిని దారుణమైన స్థితికి తీసుకువచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో హరికృష్ణ అనే యువకుడిని అరెస్ట్ చేసి స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురి చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తన కుమారుడిని చూపించమంటే, అసలు మా ఆధీనంలోనే లేదని పోలీసులు జవాబు చెప్పారు. స్టేషన్ వద్ద నుంచి వెళ్ళకపోతే హరికృష్ణ కుటుంబ సభ్యులపైనే కేసులు పెడతామని పోలీసులు బెదిరించారు. హరికృష్ణపై ఏకంగా హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మేజిస్ట్రేట్ వద్ద తనను హింసించారని చెబితే ఆయనను ఆసుపత్రికి పంపారు. ఆ ఆసుపత్రిలోని వైద్యాధికారులను పోలీసులకు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వాలంటూ ఒత్తిళ్లు వస్తున్నాయి. హరికృష్ణ నడవలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటి వరకు హరికృష్ణను కలిసేందుకు ఆయన తల్లిదండ్రులకు, కుటు-ంబసభ్యులకు కనీసం ములాఖత్ కూడా ఇవ్వకుండా కక్షసాధిస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిని వదిలేసి, ఎవరిమీద ఫిర్యాదు ఇచ్చారో వారితోనే ఫిర్యాదు తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. పులివెందులలో వైఎస్సార్‌సీపీ వారిపై ఇలాగే హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. వెన్నుపోటు- దినం(÷ుషష ఉశప) పేరుతో శాంతియుతంగా నిరసనలు చేపడతామంటే ఈ ప్రభుత్వం భయపడుతోంది. వాటికి అనుమతులు ఇవ్వకూడదని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చంద్రబాబు ఏడాది దుష్ట పాలనకు ప్రజల నుంచి వ్యక్తమయ్యే నిరసనలను అడ్డుకోలేరని సజ్జల స్పష్టం చేశారు.

# టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

- **సత్యనారాయణపురం మోడల్ స్టేషన్ ప్రారంభం**
- **సర్వ హంగులతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు**
- **హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

విజయవాడ,జూన్2(సాక్ష్యం): టెక్నాలజీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడ ప్రజలకు అవగాహన ఎక్కువ అని, శాంతిభద్రతల పరిరక్షణలో తాము భాగస్వాములవుతామని ముందుకు వస్తున్నారని అన్నారు. స్థానిక ప్రజలకు అవగాహన పెంచడంలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారని అభినందించారు. విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ ను సోమవారం మంత్రి అనిత ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ ... ఇవాళ రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని అన్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లకు వస్తే బాధపెరుగుతుంది.. కానీ ఈ పోలీస్ స్టేషన్ కు వస్తే కార్పొరేట్ ఆఫీస్ కు వచ్చిన ఫీలింగ్ కలిగిందని చెప్పారు. ఇవాళ ప్రారంభించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ 320 గజాల్లో సుమారు రూ.2.50 కోట్లతో అద్భుతంగా కట్టారని ప్రశంసించారు. ఇక్కడ ఏసీపీ నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు ప్రత్యేక రూమ్ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ కూడా ఇదేనన్నారు. పోలీసులు శారీరకంగా, మెంటల్ ప్రెజర్ తట్టుకునేందుకు యోగా, జిమ్ రూమ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేయడానికి వస్తే వారి పిల్లలు ఆడుకోవడానికి ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఏడాది కాలంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో.. ముఖ్యంగా సత్యనారాయణపురం పీఎస్ పరిధిలో రైల్వే స్టేషన్, గంజా బ్యాచ్, ధర్నా చౌక్ ఇలా చాలా హాట్ స్పాట్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతమిది అని గుర్తు చేశారు. అందుకే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్విజిబుల్ పోలీసింగ్ చేయడం ముఖ్యమని భావించి.. దాదాపు 200 కెమెరాలు ఏర్పాటు-చేశామన్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ 10 కెమెరాలు.. రౌడీషీటర్లు ప్రతి ఆదివారం సంతకం చేయాలని, వారు వచ్చారా లేదా అని గుర్తించడానికి ఫేస్ రికగ్నిషన్ కెమెరాలు ఏర్పాటు చేశామని మంత్రి అనిత వెల్లడించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. సుజనా చౌదరి నియోజవకర్గంలోనూ అన్ని ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు- చేయడానికి సిద్ధమయ్యారని తెలిపారు. తాళం వేసిన ఇళ్లను గుర్తించి కెమెరాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. దొంగతనాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఏ నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పోలీసులు పట్టు-కోగలుగుతున్నారు అంటే.. ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారానే సాధ్యం అని చెప్పారు. పోలీసులు లేకపోయినా డ్రోన్ రోజూ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతూ ఉంటాయన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు- భరోసా ఇవ్వడం ఒకవైపు.. మరోవైపు నేరస్తుల సంఖ్య తగ్గించడం ముఖ్య ఉద్దేశ్యం అని మంత్రి అనిత అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని లక్ష్యంగా పెట్టు-కున్నామనీ.. ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకు ఈగల్ టీ-మ్ కీలకంగా పనిచేస్తోందని, ఈ మధ్య కాలంలో గంజాయి సాగు తగ్గిందని వివరించారు. ఒడిశా పోలీసులతో ఈ వారంలో మన డీజీపీ సమావేశం అవుతారనీ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడంపై చర్చిస్తారు అని తెలిపారు. జూన్ 21న విశాఖలో నిర్వహించనున్న యోగా డే కి ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారని తెలిపారు. నెల రోజుల పాటు- కార్యక్రమాలు ఏర్పాటు-



చేశామన్నారు. తమ పోలీసులు కూడా 5 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ ఏడాది కాలంలో అందరూ గమనిస్తే.. ఎక్కడా హౌస్ అరెస్టులు లేవనీ, పరదాలు కట్టడం లేదనీ, చెట్లు- కొట్టడం లేదనీ, ప్రజలను ఇబ్బంది పెట్టడం లేదనీ తెలిపారు. సిఎం వస్తున్నారని షాపులు మూయడం లేదనీ, మంత్రులు వస్తున్నారని ట్రాఫిక్ ఆపడం లేదనీ అన్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారనీ, వారిపై ఎంత ప్రెజర్ ఉన్నా కూడా ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయరని పోలీస్ శాఖ నిరూపించిందని ప్రశంసించారు. పోలీసు, వైద్యులంటే 24 గంటలు పనిచేసే పరిస్థితి అని, అయితే వారికి కూడా సెలవులు ఇచ్చే విషయంలో ఇబ్బంది రాకుండా చూసుకుంటు-న్నామని మంత్రి వంగలపూడి.అనిత చెప్పారు.

## రాష్ట్రంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

### 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

అమరావతి,జూన్2(సాక్ష్యం): రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ- గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ఎ÷-లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ-గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**చిట్యాల జూన్ 02(సాక్ష్యం న్యూస్)బీ** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దండు శ్రీను జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. అనంతరం చిట్యాల పట్టణంలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 1 వరకు వివిధ వార్డులలో శానిటైజేషన్ మెప్మా స్కూల్ క్యాంపైన్లు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ లాంటి వివిధ కార్యక్రమాలలో వంద రోజులు యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. వందరోజుల ప్లాన్లో భాగంగా మొదటిరోజు మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ వైస్ చైర్మన్ కురెళ్ళ లింగస్వామి, మున్సిపల్ మేనేజర్ ముజాతా ఫాతిమా, జడల చిన్న మల్లయ్య యాదవ్, జిట్టా నగేష్, కోనేటి కృష్ణ, ఎస్కే ఇబ్రహీం, సిలువేరు శేఖర్, బొబ్బలి రామ్ రెడ్డి, రేమిడల లింగస్వామి, పోలపల్లి సత్యనారాయణ, రుద్రవరం యాదయ్య, ఆగు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో సత్తా చాటిన రేస్ కళాశాల

– జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు

– అభినందించిన రేస్ విద్యా సంస్థ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి



**కోదాడ జూన్ 2 (సాక్ష్యం)** జాతీయస్థాయి ఐఐటి కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై మే నెలలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలను సోమవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కేటగిరి వారిగా ఇస్లావత్ ఉత్తేజ్ 988వ ర్యాంక్, పి .వంశీ 3110 వ ర్యాంక్, పి.సూర్యప్రకాష్ 3277, సయ్యద్ హుజైఫా 4477 ర్యాంకుల సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వసంత వెంక రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో పేరొందిన 23 ఐఐటి కళాశాలలో ప్రతి ఏడాది రేస్ విద్యార్థులు వివిధ కోర్సులలో ఇంజనీరింగ్ సీట్లు పొందుతున్నారు. ఈ ఏడాది అడ్వాన్స్ ఫలితాలలో 10 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ విద్యను రేస్ కళాశాల అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన





**కోదాడ జూన్ 2 (సాక్ష్యం)** మండలంలోని గుడిబండ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులు రూ. 8 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 లక్షలు, ఎండబ్ల్యూసీడీ నిధులు రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.12 లక్షలతో భవన నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. స్పెషల్ ఆఫీసర్ పారిజాతం, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి అవినాష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రఫీ, ఇర్లా నర్సిరెడ్డి, రామకృష్ణారెడ్డి, సూరయ్య, రాజారావు, శ్రీను, ప్రసాద్ రెడ్డి, కొండల్, హసన్ అలీ, మౌలానా, నసీమా బేగం, హైమావతి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అన్నెం వెంకట్ రెడ్డి సస్పెండ్



**కోదాడ జూన్ 2 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల యూత్ అధ్యక్షుడు అన్నెం వెంకట్రెడ్డి తండ్రి పాపిరెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతూ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రామలక్ష్మీ పురం గ్రామంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నెం వెంకటరెడ్డి, బెల్లంకొండ బ్రహ్మం, కొప్పుల సురేందర్ రెడ్డి, సోమిరెడ్డి, వెంకటరెడ్డి, తుపాకుల రాములు, పాముల రాజశేఖర్, చేజర్ల రమేష్, శివ, అన్నెం వెంకటరెడ్డి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బుస్సా జనార్ధన్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కెవిఆర్

**చిట్యాల జూన్ 02(సాక్ష్యం న్యూస్)** చిట్యాల పట్టణంలో



టీయూడబ్ల్యూజే నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా శ్రీనివాస్ బుస్సా సోదరుడు బుస్సా జనార్ధన్ ఇటీవల కాలంలో మరణించగా సోమవారం ఆయన సంతాప కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆయన వెంట వనమా వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు శ్రీనివాస్, ఇమ్మడి వెంకన్న, ఇమ్మడి విజయ్, కొమ్ము గిరి, కారంపూరి మధు, వెంకట్ రెడ్డి, చేన్నోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో విద్యార్థి ప్రతిభ









**సాక్ష్యం న్యూస్ నల్లగొండ** నల్లగొండ పట్టణం కి చెందిన మురారి శెట్టి రుత్విక్ మణి సాయి జేఈఈ అడ్వాన్స్2025 లో అల్ ఇండియా ఓపెన్ కేటగిరీ లో 131 వ ర్యాంక్ సాధించాడు.ఇతని తల్లి తండ్రులు ఇద్దరు రాధ శ్రీనివాస్ లు ప్రభుత్వ టీచర్లు.ఈ ర్యాంక్ సాధించినందుకు కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానించారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోదాడ జూన్ 2 (సాక్ష్యం)** కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ రామచంద్రరావు జాతీయ పతాకం ఎగురవేశారు. ఆర్డీఓ సూర్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఏఈ రాము, ఏపీఓ పాండు యాదవ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో జాతీయస్థాయిలో సత్తా చాటిన క్యాండేషన్ సీనియర్ సెకండరీ స్కూల్




**హయత్ నగర్. జూన్ 2(సాక్ష్యం)** జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో క్యాండేషన్ స్కూల్ విద్యార్థులు స్థాయిలో సత్తా చాటారు. విద్యా సంస్థ చైర్మన్ ఈ.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు. కే సాయి సిద్దార్థ. 397. ర్యాంక్ సాధించగా. కే.వేదాంత. 59 22. ర్యాంకులను సాధించారు. అదేవిధంగా ర్యాంక్ సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను స్కూల్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో. చైర్మన్ మల్లారెడ్డి. ప్రిన్సిపల్.లక్ష్మయ్య. దయాకర్. సతీష్ రెడ్డి. ఉపాధ్యాయులు. విజయలక్ష్మి. సులోచన. విజయ బాల. వెంకట్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన స్నేహ యూత్ నాయకులు



చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన స్నేహ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఒరగంటి నరసింహ – శోభారాణి దంపతుల కుమార్తె సహస్ర హాఫ్ శారీ ఫంక్షన్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో లో జరిగింది. ఈ సందర్భంగా స్నేహ యూత్ అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బొబ్బిళ్ళ సుభాష్, తొర్పునూరి మల్లేశ్, బొబ్బిళ్ళ రాజేందర్, ఎర సాని సతీష్, ఒరగంటి ముత్యం గౌడ్, చింతల సంజీవరెడ్డి, ఎండి ఫయుం, తొర్పునూరి పరమేష్, చింతల నరేందర్ రెడ్డి, గణేష్, రాజు, ఒరగంటి వెంకటేష్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోదాడ జూన్ 2 (సాక్షం)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోదాడలో చదివి 1974-75 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ ఆత్మీయ కలయిక వేడుకను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులువిద్యా సాగర్, ఇక్బాల్ అహ్మద్, శేషయ్య ,ఆశీర్వాదం వెంకట రెడ్డి, ప్రస్తుత హెడ్ మాస్టర్ ఎండి సలీమ్ షరీఫ్ హాజరై వారి సందేశాలు ఇచ్చి గత స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు .పూర్వ విద్యార్థులు చిన్ననాట జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు ఆత్మీయ ఆలింగనాల మధ్య కార్యక్రమం కోలాహలం గా జరిగింది. ఆతరువాత స్కూల్ లో జ్ఞాపకంగా మొక్కలు నాటారు.అల్తాఫ్ హుస్సేన్ , యాదా రమేష్ , కోట తిరుపతయ్య, విజయశ్రీ , ఇస్మాయిల్, పైడిమర్రి రమేష్ , పీతాంబర్ రావు , ఈ ఆత్మీయ కలయిక సమన్వయము చేశారు .ఈ బాచ్ తరఫున స్కూల్ కు ఏదైనా మంచి సహాయం చేయాలని పూర్వ విద్యార్థులు సంకల్పించారు.

## తెలంగాణ పోలీస్ సేవా పథకముకి ఎంపికైనచ కొత్తూరు వాసి

– అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ మారుడి మహానంద రెడ్డి



**కోదాడ జూన్ 2 (సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ప్రకటించిన అవార్డులలో చింతలపాలెం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మారుడి మహానంద రెడ్డి సూర్యాపేట జిల్లా ఇంటిలిజెన్స్ విభాగం లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నారు, విధినిర్వహణలో తమ సేవలను గుర్తించి "సేవా పథకము" ప్రకటించింది. ఈ అవార్డు ను ప్రకటించడం పట్ల తోటి సిబ్బంది,మిత్రులు,బంధువులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఏఎంసీగా ప్రమోషన్ పొందిన పిఎస్ నారాయణరావును సన్మానించిన వెంకటాపురం వాసులు



**అల్వాల్ జూన్ 2 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పిఎస్ నారాయణరావు ఇటీవల మున్సిపల్ ఇంచార్జి ఎ.ఎం.సీ. గా ప్రమోషన్ పొందిన సందర్భంగా వెంకటాపురం భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు కే రాజు , కె.పి. నాయర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పట్నం మల్లేష్ గౌడ్ తదితరులు ప్రమోషన్ పొందిన నారాయణరావును మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి బోకెను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ తనను శాలువాతో సన్మానించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జెండాను ఆవిష్కరించిన సోసైటీ చైర్మన్ రామస్వామి నాయక్



**ఖానాపురం జూన్ 2 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం సోసైటీ అవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా శనివారం చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సిఈఓ దేవినేని వేణు కృష్ణ వైస్ చైర్మన్ డైరెక్టర్స్ వేములపల్లి సునీత నీలం సాంబయ్య ఆబోతు అశోక్ బత్తిని భాగ్యమ్మ భాషబోయిన రాజు బద్దె తిరుపతి సొంటి లక్ష్మయ్య అన్నమనేని రవీందర్ రావు మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ బుషబోయిన ఐలయ్య సిబ్బంది రాజు ,వినయ్ రైతులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో గృహ నిర్మాణ శాఖ కలెక్టర్

– ఎంపీడీవో కార్యాలయం నుండి కలెక్టరేట్‌కు గృహ నిర్మాణ శాఖ కార్యాలయం తరలింపు

– నూతన గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 2 జూన్** ప్రజలకు మరింత చేరువలో గృహ నిర్మాణ శాఖ కార్యాలయం రూపుదిద్దుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న హౌసింగ్ కార్యాలయాన్ని కలెక్టరేట్ కార్యాలయ రెండవ అంతస్తులో నూతనంగా కేటాయించిన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని పరిశీలిస్తూ హౌసింగ్ డిపార్ట్మెంట్ విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు, కార్యాలయంలో మౌలిక వసతులు తదితర వివరాలను హౌసింగ్ పీడీ మాణిక్యం అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాన్ని సీసీ కెమెరాల ద్వారా సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ,సమయపాలనతో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, హౌసింగ్ పీడీ మాణిక్యం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని
## ఘనంగా నిర్వహించిన మెదక్ మెడికల్ కళాశాల



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 2 జూన్** మెదక్, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మెదక్ మెడికల్ కళాశాలలో హర్షోత్సాహాలతో నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర నిర్మాణం వెనుక ఉన్న ప్రజల పోరాటాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "తెలంగాణ ప్రజల ఆశయాలు, త్యాగాలు మర్చిపోలేనివి. ఆరోగ్య రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతిని గుర్తుచేసారు .ఈ కార్యక్రమమ్ లో ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర కుమార్ గారు ఫ్యాకల్టీ సభ్యులు ఫిజియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ శాంతకుమారి పాథాలజీ విభాగం డాక్టర్ వాణిపద్మజ, జనరల్ సర్జన్ డాక్టర్ ఈశ్వర్ ప్రసాద్ గారు గారు అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుమంత్ , డాక్టర్ అర్చన ,డాక్టర్ అనూష , డాక్టర్ శ్రీవిద్య , డాక్టర్ మణిపాల్ గారు, విద్యార్థులు ,సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో మెడికల్ రంగం పాత్ర గురించి ఉపన్యాసల తో రోజు చారిత్రాత్మకంగా కొనసాగింది.

## అన్ని రంగాలలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలుస్తుంది

- బంగారు తెలంగాణ, ఆర్థిక, సామాజిక తెలంగాణ దిశగా అందరు సమన్వయంతో ముందుకు పోవాలి
- జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (ప్రజా వ్యవహారాలు కేశవరావు



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్షి న్యూస్ 2 జూన్** అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (ప్రజా వ్యవహారాలు శ్రీ. కే. కేశవరావు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులు ఘనంగా ఉత్సవాలు మెదక్, జూన్ 2, 2025 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (ప్రజా వ్యవహారాలు కే. కేశవరావు జాతీయ జెండాను సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, అడిషనల్ కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పి మహేందర్, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, ఇతర ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మన మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం ప్రింట్%ఉ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్య, వైద్యం తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది భూభారతి, రైతు రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ ఆరు గ్యారెంటీ ల పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలవుతున్నాయన్నారు. ప్రజలు కోరుకునే సంక్షేమం ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యపడుతుంది అన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ జోజి, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు






**ఖానాపురం జూన్ 2( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో ,గ్రామపంచాయతీ కార్యాలయాలలో పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటి తహశీల్దార్ రాజా రేణుక , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ రఘుపతి ,ఎంపిడీవో కార్యాలయం వద్ద ఇంఛార్జీ ఎంపిడివో సునిల్ కుమార్ ,వెటర్నరీ ఆసుపత్రి వద్ద డాక్టర్ శ్రీలక్ష్మి , సోసైటీ వద్ద ఛైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ , ఐకెపి వద్ద ఎపియం సుధాకర్ , రైతు వెదిక వద్ద ఏవో బోగశ్రీనివాస్ , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ,మార్కెట్ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు ,బీఆర్ ఎస్ అద్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు మహలక్ష్మి వెంకటనర్సయ్య లు జాతీయ జెండాను అవిష్కరించారు. ఎన్నో పోరాటాలు ,ఎంతో మంది ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈసందర్భంగా అమరులను స్మరించుకుని జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దర్ రాజా రేణుక గిర్థావరి సిహెచ్ స్వామి సీనియర్ అసిస్టెంట్ వంశీ చవాన్ , ఎంపీఎస్ ఓ సుగుణ జూనియర్ అసిస్టెంట్ మాచర్ల గోవర్ధన్ గౌడ్ సుధాకర్ గౌడ్ గోనె మాధవి రావు రికార్డ్ అసిస్టెంట్స్ శివకోటి రమేష్ కొండపర్తి రవికుమార్ అర్కాల స్వామి భైరబోని ఐలేష్ కార్యాలయ సిబ్బంది వీరన్న పోలీస్ సిబ్బంది జమిందార్ రమేష్ కానిస్టేబుల్ సంతోష్ సుమన్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్ సూపర్ టెండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి సీనియర్ సహాయకులు పృథ్వీరాజ్ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మాజీ జెడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్ , ఎడ్ల భిక్షంరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ ప్రసాద్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి

**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాలోతెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జాతీయ పథకాన్ని ఎగరవేసి జాతీయ గీతం ఆలపించారు. సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్ మాణిక్ రావు పూలమాల వేశారుఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రాష్ట్ర జిల్లా ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవశుభాకాంక్షలు తెలిపారు. చింత ప్రభాకర్ కామెంట్స్ ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ ను సాధించుకున్నాం సాధించుకున్న తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ గారిది.కేసీఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందిఅన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారు కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు
అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ కాంగ్రెస్ పాలనలో ఆగం అవుతుంది. కార్యక్రమంలో మాజీ ఎన్జీవోఎస్ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ , మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు కార్యదర్శి నర్సింలు, బాలయ్య, డా శ్రీహరి మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి విఠల్ మాజీ కౌన్సిలర్లు విష్ణు అశ్విన్ సమీ ప్రభూ గౌడ్ ఆంజనేయులు గోవర్ధన్ రెడ్డి పుల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అల్వాల్ ఈ సేవ కూడలిలో రాష్ట్ర
## ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**అల్వాల్ జూన్ 2 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా అల్వాల్ ఈ సేవ కూడలిలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి నేతత్వంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు సమర్పించారు. అనంతరం జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, అనిల్ కిషోర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- ఏఈ మంగమ్మ

**ఖానాపురం జూన్ 2(సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం సెక్షన్ నందు మూడు సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ తెలిపారు. ఖానాపురం సెక్షన్ నందు గల 3 సబ్ స్టేషన్ లు ఖానాపురం , మంగళ వారిపేట, అశోకనగర్ లో గల అన్ని ఫీడర్లు కి సంబందించిన గ్రామాలలో ఉదయం 7:00 గంటల నుండి 11:00గంటల వరకు మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించగలరని కోరారు.



### క్యాంపు కార్యాలయంలో తెలంగాణ
## ఆవిర్భావ దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్షి న్యూస్ 2 జూన్** విద్యార్థుల భవితవ్యం తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు తెలంగాణ అవతరణ దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, నోట్ బుక్స్ పెన్నులు అందజేత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలంగాణ అవతరణ దినోత్సవం లో భాగంగా సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ రాహుల్ రాజ్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థినులకు నోట్బుక్స్ పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో నిలిచారని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టామని అన్నారు.జిల్లా అంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

### క్యాంపు కార్యాలయంలో తెలంగాణ
## ఆవిర్భావ దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 2 జూన్** విద్యార్థుల భవితవ్యం తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది. .విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు తెలంగాణ అవతరణ దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, నోట్ బుక్స్ పెన్నులు అందజేత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలంగాణ అవతరణ దినోత్సవం లో భాగంగా సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ రాహుల్ రాజ్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే ద్యార్థినులకు నోట్బుక్స్ పెన్నులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో నిలిచారని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టామని అన్నారు.జిల్లా అంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి



**ఖానాపురం జూన్ 2 (సాక్ష్యం న్యూస్ ) :** రైతు భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఖానాపురం తహశీల్థార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్థార్ రాజా రేణుక అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కోంటున్న భూసమస్యలను పరిష్కరించు కొనుటకు భూభారతి రైతు సదస్సులో ధరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సిబ్బంది నిర్వీర్యంగ కృషి చేయాలని సూచించారు. రైతు సమస్యలు పరిష్కరించడానికి చితశుద్ధితో పనిచేని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన రెవిన్యూ సిబ్బందికి ఉధ్భోదించారు.ఈసమావేశంలో సీనియర్ అసిస్టెంట్ వంశి చౌహన్ , అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ చనుమల్ల స్వామి , జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ , గోవర్ధన్ , మాధవి ,రమేష్ , శివకోటి , రికార్డ్ అసిస్టెంట్ ఐలేష్ , రవి , స్వామి , డివిజన్ హ్యాండ్ హెూల్డింగ్ పర్సన్ హెచ్ హెచ్ పి ఎం వెంకన్న ,ఆర్డిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ జలపతి రెడ్డి, అటెండర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

**నేటి నుండి గ్రామ సభలు**

భూ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నుంచి రెమిన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్థార్ రాజా రేణుక తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగాపురం ,మాటువీరారం పరిధిలో రంగాపురం గ్రామ పంచాయతీల అవరణలో మంగళవారం గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగె జూన్ 4న రాగంపేట ,కోత్తూరు , 5న ఐనపల్లి ,6న దబ్బీర్ పేట ,మంగళావారిపేట ,9న పాఖాల అశోక్ నగర్ ,జాలుబంధం ,10న తుంగబంధం ,11న ఖానాపురం ,12నబుధరావుపేట ,పోచారం ,13న ధర్మరావుపేట పరిధిలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ భూసమస్యలపై గ్రామసభలలో ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ఆకుపచ్చని భారత వానిని నిర్మిద్దాం

- రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ ఎండి పిలుపు




**(2:5:2025 న్యూస్ హైదరాబాద్ డిస్క్)** తెలంగాణ రాష్ట్ర 11 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రిచ్ మాక్స గోల్డ్ లోన్ కంపెనీ ఎండి అడ్వకేట్ జార్జ్ జాన్ వాలెత్ గ్రీన్ ఆలోచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యలు పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కనీసం ఆరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు భవిష్యత్తు తరాల మనుగడ కోసం జీవజాతి సంరక్షణ కోసం తమ సమస్య గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అన్నారు. ప్రధానంగా నాలుగు లక్షలతో రిచ్ మ్యాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ సమాజంలోని అసమానతలు మీద పనిచేస్తుందన్నారు అందులో మొదటిది తమ సమస్త ఉద్యోగులు కష్టమర్ దేవుళ్ళను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తు ముఖ్యంగా యువతను చెడు మార్గాల నుంచి సన్మార్గంలో నడిపిస్తూ దేశ్ అభివృద్ధిలో యువతే కీలకమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి తమ సంస్థలో ఉన్న ప్రతి ఉద్యోగి కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సే నోటు డ్రగ్స్ క్యాంపియన్ పెద్ద మొత్తంలో నిర్వహిస్తున్నది పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తు విద్యార్థిని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి విద్యా జ్యోతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది విద్యార్థిని విద్యార్థులను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ క్రీడ రంగం కొరకు క్రీడా వేదిక ఏర్పాటు చేయడం జరిగింది మహిళలకు ఆత్మగౌరవంతో బతికే విధంగా ఉద్యోగ కల్పనలు చేస్తుంది ఎండి కేవలం తను తన కుటుంబం కొరకు ఆలోచించకుండా సమాజమే తన కుటుంబం గా భావిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరిగినప్పుడే అభివృద్ధి చెందిన దేశం సాధ్యమవుతుందని నమ్మి చేసి చూపిస్తున్నారు అందులో భాగంగా ప్రతి వ్యక్తిని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఆరు మొక్కలు నాటి దేశవ్యాప్తంగా 25 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తారీఖున పురస్కరించుకొని ఇప్పటికే కేరళ, తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి 1200 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సికింద్రాబాద్ లోని ప్రధాన కార్యాలయం ఎదుట పార్కులో ఉద్యోగులు మంగళవారం మొక్కలు నాటారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జోసఫ్, విజిలెన్స్ ఆఫీసర్ ఆరిఫ్, సీనియర్ ఆర్ఎం ఉపేందర్, పీఆర్వో సిహెచ్ భద్ర సీనియర్ క్లస్టర్ మేనేజర్ తిరుపతి ఏరియా మేనేజర్ మహేందర్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాంచి మేనేజర్లు రీజనల్ కార్యాలయం చెందిన స్టాఫ్ పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

## పాలకుర్తి పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహ ఆవిష్కరణ

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్: మే 2** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ గారి విగ్రహాన్ని శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. గాంధీజీ ఆదర్శాలను స్మరించుకుంటూ, సామాజిక సమత్వం, శాంతి, అహింస వంటి విలువలను యువతలో నాటాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. మహాత్మా గాంధీ గారు భారతదేశానికి ఇచ్చిన సేవలు, ఆయన చూపిన మార్గం అనితరసాధ్యం. ఆయన ఆశయాలకే మనం పూనుకొని, గ్రామీణాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి కృషి చేయాలి. పాలకుర్తి ప్రజలకు ఈ విగ్రహం ఒక స్ఫూర్తిదాయక చిహ్నంగా నిలవాలి, అని పేర్కొన్నారు. అదేవిధంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. గాంధీజీ జీవితమే ఒక సందేశం. సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలన్నది ఆయన కల. ఈ విగ్రహం ద్వారా ఆ విలువలను ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ, అందరినీ సజీవంగా ప్రభావితం చేస్తుందని ఆశిస్తున్నాను, అని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత, పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఘనంగా నిర్వహించారు. పూలమాలలు, గాంధీజీ పట్ల నివాళు లర్పణ, పాటల ప్రదర్శన తదితర కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

– అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు









**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ కలెక్టరేట్ ఆవరణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యమురళీ నాయక్ , అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీర బ్రహ్మాచారి, డీఎఫ్ఓ విశాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివంపేట మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు!





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. అందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ఎమ్మార్వో కమలాద్రి చారి, మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ బుచ్చ నాయక్, గ్రంథాలయం వద్ద అర్చన, వివిధ కార్యాలయలా వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్ శివంపేట లోని గాంధీజీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దొంతి ఎల్ఐసి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచల గౌడ్, వంజరి కొండల్, తుమ్మల సంతోష్, బాసంపల్లి రామా గౌడ్, శ్రీకాంత్ రెడ్డి ముత్యాలు, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

– జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ మే 2** జనగామ జిల్లా కేంద్రంలోని సోమవారం రోజున సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకొని నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం



**ఖానాపురం జూన్ 2 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలోని అర్హులందరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి లు అన్నారు. ఖానాపురంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంటి వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మండల వ్యాప్తంగా మొదటి విడతలో 347 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 147 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. మరికొన్ని సాంకెతిక సమస్యలతో మంజూరు పత్రాలు రాలేదన్నారు. ఎటువంటి భ్రమలకు పోవద్దని పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని ,అందుకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం అందిస్తానని మాట ఇచ్చినట్లు తెలిపారు. రూ 5 లక్షలతో ఇందిరమ్మ ఇడ్లు నిర్మించుకునే విధంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రజల నుంచి వచ్చిన అదరణను చూసి తట్టుకోలేని బీఆర్ ఎస్ నాయకులు ప్రజలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, మండవ ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొడుపు గంటి మధుసూదన్ రావు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్ , యూత్ నాయకుడు శాఖమూరి ముకేశ్ చౌదరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, మాజీ ఎంపీటీసీలు మూడు పూల్ సింగ్, బల్గూరి విజాకర్ రావు, మండల యూత్ నాయకుడు ఎలగందుల రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, బొమ్మగాని నవీన్ గౌడ్, ఎస్కే లాల్ సాబ్, పిండి కుమార్, జాటోత్ నరసింహనాయక్, కావటి రమేష్, ఎస్.కె కమాలుద్దీన్, నునావత్ మోహన్, సొసైటీ మెంబర్ జాడి అచ్చ్య తం, మాజీ ఉప సర్పంచ్ గిరగాని నరసయ్య తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ

– నా తెలంగాణ – కోటి రతనాల వీణ" పాలకుర్తిలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ..

– రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం..





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: మే 2** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారం రోజున అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు.ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు..ఇందుకు ముందు రాష్ట్రంలో మొదటి నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. దాని అనంతరం రెండవ విగ్రహాన్ని పాలకుర్తిలో ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది..ఈ విగ్రహం ప్రత్యేకత ఏమిటంటే ఇది తెలంగాణ ఆడబిడ్డను ప్రతిబింబించేలా, ఒక సామాన్య మహిళ రూపంలో రూపొందించబడింది. ఆకుపచ్చ చీరలో, రాష్ట్రాన్ని ప్రతినిధించే పచ్చని పంటలతో అనుబంధంగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిఫలించేలా ఈ విగ్రహాన్ని తయారుచేశారు. ఇది ప్రతి తెలంగాణ వాసిలో గర్వభావాన్ని కలిగించేదిగా ఉంది..ఈ సందర్భంగా మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగినది. తెలంగాణ తల్లి విగ్రహం మన జాతియైన ఆకాంక్షలకు, మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. పాలకుర్తిలో ఈ విగ్రహం ఏర్పాటవడం గొప్ప విషయం. ఇక్కడి ప్రజలు గొప్ప చరిత్రను కలిగి ఉన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని పేర్కొన్నారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.ఈ విగ్రహం స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి ఒక ప్రతీక. తెలంగాణ ఆడబిడ్డ ఎదుగుదలకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. పాలకుర్తిలో రెండవ విగ్రహం ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను,అని చెప్పారు..ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా మన సంస్కృతి, మన మూలాల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించాం. ఇది కేవలం విగ్రహ ఆవిష్కరణ మాత్రమే కాక, మహిళా శక్తికి అంకితమైన ఘట్టం కూడా, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలతో అలంకరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## క్షయ రహిత జిల్లాగా మార్చుకుందాం

– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్2 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక సబ్ జైలు లో నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పాటుపడాలని పేర్కొన్నారు. క్షయ లక్షణాలైనా ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం పూట జ్వరం రావడం చాతిలో నొప్పి రావడం లాంటి లక్షణాలు ఉన్నవారు స్థానిక ఆరోగ్య కేంద్రంలో తేమడ పరీక్ష చేయించుకుని క్షయ వ్యాధి ఉందా లేదా అని నిర్ధారణ చేసుకొని ఒకవేళ క్షయ వ్యాధి ఉన్నట్లయితే ఆరు నెలల పాటు పూర్తిగా మందులను వాడినట్లయితే ఆ వ్యాధిగ్రస్తుడు పూర్తిగా కోలుకుంటారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నిశ్చయ పోషణ యోజన కింద క్షయవ్యాధిగ్రస్తునిగా గుర్తించినట్లయితే వారికి నెలకు 1000 చొప్పున పోషణ నిమిత్తము అందిస్తున్నామని, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తో న్యూట్రిషన్ కిట్లను కూడా అందిస్తున్నామని, మందులు కూడా పూర్తిగా ఉచితమని వ్యాధిగ్రస్తులకు వారి ఇంటి వద్దనే మందులను అందజేస్తామని ఆయన తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని ఎలిమినేట్ చేయటంలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ జైలు ఇన్చార్జి సూపరెంటెంట్ బిక్షపతి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ నర్మదా, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టీబీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: మే 2** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో సోమవారం రోజున జరిగిన వేడుకలలో ముఖ్య అతిథులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఆయిలయ్య మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిమరియు జిల్లా కలెక్టర్ ,జిల్లా అడిషనల్ కలెక్టర్లు, డీసీపీ, ఏసీబీ,ఇతర ప్రభుత్వ అధికారులు మరియు నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.శామీర్ పేట గ్రామంలో గ్రామ కార్యదర్శి ,గ్రామ ప్రజలు, నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. జనగామ వ్యవసాయలో మార్కెట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి అనంతరం పాలకవర్గ సభ్యులతో , ప్రభుత్వ అధికారులు వ్యాపారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించడం జరిగింది . ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు %ట% కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రంగంపేటలో మోటర్ వైండింగ్ షాప్ ప్రారంభం

– రైతుల నుండి ఆదరణ పొందుతున్న యునివర్స్ మోటర్ వైండింగ్ షాప్



కొల్చారం,మెదక్ జిల్లా, సాక్ష్యం న్యూస్ జూన్ 2

ప్రత్యేకతను గుర్తించగలగడం ఒక విజయం. ఆ ప్రత్యేకతను సేవగా మార్చడం నిజమైన సాహసం. అలాంటి సాహసాన్నే ప్రదర్శించారు జి. యాదగౌడ్ గ్రామీణ విద్యుత్ సేవలలో నాణ్యతా ప్రమాణాలు నెలకొల్పాలనే సంకల్పంతో "యూనివర్సల్ మోటర్ వైండింగ్" షాప్‌ను రంగంపేట గ్రామం లోనీ బస్ స్టాండ్ కు సమీపంలో కమాన్ ప్రక్కన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, హాజరై అభినందనలు తెలిపారు.

**ఒక కల నుండి కార్యరూపం**

పరిశ్రమల వికాసానికి విద్యుత్ పరికరాల నాణ్యత మరింత అవసరం. కానీ గ్రామీణ ప్రాంతాల్లో వైండింగ్, రిపేర్ వంటి సేవలు నేటికీ ఎదురయ్యే ప్రధాన సవాళ్లలో ఒకటి. ఇది గుర్తించిన ప్రో. యాదగౌడ్, తన విద్యా, పరిశోధనా అనుభవాన్ని ఉపయోగిస్తూ, ప్రజలకు సత్వర, నమ్మదగిన సేవలు అందించాలనే సంకల్పంతో ఈ షాప్‌ను ప్రారంభించారు.

"ఇది కేవలం ఒక వ్యాపారం కాదుబీ గ్రామీణ అభివృద్ధి పట్ల నా నిబద్ధతకు నిదర్శనం," అని ఆయన చెప్పారు.

**స్థానిక రైతులు పేర్కొన్నారు:**

"మేము ఇప్పటివరకు మోటార్ పోయినప్పుడు పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ షాప్ వల్ల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతున్నాయి. నాణ్యతా సేవలు గ్రామంలోనే అందుబాటులో ఉండటం గొప్ప విషయం."

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

– మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 2 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల, కేంద్రంలోని. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు. పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో గుడిపూడి నవీన్ రావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమన్నారు60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజుస్వపరిపాలనతో బంగారు తెలంగాణకు పునాది పడిన రోజు. అనంతరంతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురావేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన.మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట మండల మాజీ ప్రజాప్రతినిధులు,మండలం సినియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండలంలో ఆకస్మికంగా విత్తనాలు, ఎరువుల దుకాణాలపై తనిఖీలు!

మండల వ్యవసాయ అధికారి లావణ్య.!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివ్వంపేట మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి లావణ్య, శివ్వంపేట ఎస్ఐ మధుకర్ మరియు టాస్క్ ఫోర్స్ బృందం సంయుక్తంగా విత్తనాలు మరియు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దుకాణాల్లో ఉన్న విత్తనాల నాణ్యతను, సంబంధిత రికార్డులను జాగ్రత్తగా పరిశీలించారు. దుకాణాల యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులతో కూడిన లైసెన్సులు కలిగి ఉండాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు అందించాల్సిన బాధ్యత తమపై ఉందని అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు. విత్తనాల విక్రయంలో ఏవైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించారు. రైతుల ఆకాంక్షలు తీరాలంటే నాణ్యమైన వ్యవసాయ వినియోగ పదార్థాల సరఫరా అత్యవసరమని వారు పేర్కొన్నారు.

## సోనియమ్మతోనే తెలంగాణ రాష్ట్ర కల సాకారం

– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**సాక్ష్యం న్యూస్ జూన్ 02 తొర్రూరు ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోని అమ్మతోనే రాష్ట్ర కల సాకారం అవుతుందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అమరవీరుల ఆశయాలు నేరవేరుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,మేకల కుమార్, కందాడి అచ్చిరెడ్డి,కందాడి అశోక్ రెడ్డి, చెవిటి సధాకర్,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి, భూసాని రాము, గుండాల నర్సయ్య,జలకం శ్రీనివాస్,బిక్షం గౌడ్,నల్లమాస సమ్మయ్య గౌడ్, నల్లపు రాజు,బూర్గుల ప్రశాంతి, రాజేష్ యాదవ్,దొంగరి రేవతి శంకర్, ముద్దసాని సురేష్, బిజ్జాల అనిల్, వెన్నెం సోమిరెడ్డి,గూడెల్లి రామచంద్రయ్య, రమేష్ నాయక్, మహేష్,హరీష్, మహేశ్వరి, రాణి, అనిత, యశోద, అమల,చిన్న కోటయ్య,అభిరామ్, పరశు రాములు, గిరిధర్,రోహిన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా గూడూరులోని శ్రీ గురు పీఠం!

గురు పీఠం ఫౌండర్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్.!







**సాక్ష్యం న్యూస్, శివంపేట.** ఎనభైనాలుగులక్షలజీవరాసుల్లో చాలా గొప్పనైనది, పవిత్రమైనది,అరుదైనది ఈ మానవజన్మ. పుణ్యపాపములఫలితంగా ఏర్పడ్డ ఈజన్మ పుణ్యఫలితంగా సుఖాలను, పాపఫలితంగా దుఃఖాలను అనుభవిస్తూ ఉంటుంది. ఏ మనిషీ దుఃఖాలను కోరుకోడు. మరి దుఃఖములు కలుగకుండా కేవలం సుఖాన్ని పొందాలంటే సత్కర్మలను ఆచరిస్తూ పుణ్యాన్ని సంపాదించు కుంటేనే సాధ్యమవుతుంది. అలా సత్కర్మలు చేయడానికి ఒక మార్గనిర్దేశకుడు కావాలి ఆ మార్గనిర్దేశకుడే గురువు అని చెప్ప బడతాడు. అంటే పవిత్రమైన మానవ జన్మ సార్ధకం కావాలంటే సుఖ సాధనమైన పుణ్యసంపాదనము చేయాలన్నా, చివరగా ఏది సత్యము ఏది అసత్యమనే జ్ఞానాన్ని పొంది పరమ పురుషార్థమైన మోక్షాన్ని పొందాలంటే, గురువే ప్రధానము. భారతదేశంలో ఎన్నో గురుస్థానములు ఉన్నప్పటికినీ కేవలం గురువుకొరకే ఒక ప్రత్యేకమైన పీఠము స్థాపించి తద్వారా మానవులకు సుఖసంతోషాలను, శ్రేయస్సును కలుగజేయాలనే నా సంకల్పమే, ఈ శ్రీ గురు పీఠ స్థాపనకు మూలం.

**శ్రీగురుపీఠం ప్రత్యేకత.. ప్రాముఖ్యత**

ప్రతి మానవుడు దుఖులను కోరుకోడని, దుఖము కలగకుండా. సుఖాన్ని పొందాలని అనుకుంటే సత్కర్మలను ఆచరించాలి. సత్కర్మలు చేయడానికి ఒక మార్గనిర్దేశకుడు కావాలి. ఆ మార్గనిర్దేశకుడే గురువు. దేశంలో ఎన్నో గురు స్థానాలు ఉన్నప్పటికి గురువులను ఒక ప్రత్యేకమైన పీఠమును స్థాపించి మనుషులకు సుఖ సంతోషాలను, శ్రేయస్సును కలుగజేయ సంకల్పమే గూడూరులో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠం ప్రత్యేకత

**శ్రీదత్తాత్రేయ మహాస్వామి ఆవిర్భావం**

శ్రీదత్తాత్రేయ మహాస్వామి ఆవిర్భావం అవదూత అవతారమని తనను దర్శించాలనుకున్న భక్తులకు ఎన్నో కఠిన పరీక్షలు పెడతారని, దత్తాత్రేయ స్వామి ఎవరిని సంహారించలేదని, తప్పు చేసిన వారిని శిక్షించి సన్మార్గంలోకి తీసుకురావడమే స్వామివారి అవతారం.భక్తి, ప్రేమలతో తనను స్మరించినంత మాత్రముననే మనకు దత్తమవుతారు.

**ఏపీఏ జూన్ 3 నుంచి ప్రతిష్ట మహొత్సవాలు**

గుంటూరు విష్వయోగి విశ్వంజీ మహారాజ్ గారి ఆశీస్సులతో జూన్ 3 నుండి 5 వరకు శ్రీగురుపీఠంలో శ్రీ దత్తాత్రేయ మహా స్వామి, శ్రీ షిరిడీ సాయినాథుని విగ్రహా ప్రతిష్ట మహొత్సవాలను శ్రీగురుపీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ శ్రీ జి. శివకుమార్ గౌడ్ శ్రీమతి రమాదేవి దంపతులు తెలిపారు. జిల్లాలోని స్వామివారి భక్తులు, అతిరథ మహారథులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

**వియత్నాం మార్బుల్స్ విగ్రహాల ఏర్పాటు**

శ్రీగురుపీఠంలో ఏర్పాటు చేయబోయే విగ్రహాలను రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్లో ముఖేష్ భరద్వాజ్ ద్వారా వియత్నాం మార్బుల్స్ విగ్రహలు తయారు చేయించారు. అక్కడి నుంచి తీసుకువచ్చిన ఈ విగ్రహాలు ప్రతిష్ట కోసం సిద్ధంగా ఉన్నాయి. ఇక్కడ వియత్నాం విగ్రహాల ఏర్పాటు కూడ ఒక అద్భుతమే

మండల పరిధిలోని గూడూరులో శ్రీగురుపీఠం నిర్మాణం పూర్తి కాగా, విగ్రహ ప్రతిష్ట కోసం భక్తులు ఎదురు చూస్తున్నారు. విగగ్రహ ప్రతిష్ట పూర్తి అయితే గూడూరు మరో ఆధ్యాత్మి కేంద్రంగా మారనున్నది. ఆధ్యాత్మిక గొప్పదనం తెలియజేయుటకు, భగవత్ ధ్యానం, మానవ సేవ, నిరంతరం భగవంతుని నామస్మరణ జరిగి ప్రజలందరికి జ్ఞానోదయం కలిగించాలనేదే శ్రీగురుపీఠం ఉద్దేశం. రాష్ట్రంలోనే ఇక్కడి ప్రాంతాన్ని మరో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రసాద్ ట్రస్టు చైర్మన్, అశోక్ ఎడ్యూకేషనల్ సొసైటీ చైర్మన్, శ్రీ సాయిదర్బారు నాగారం చైర్మన్ బగలాముఖీ ట్రస్టు సభ్యులు. హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో శ్రీగురుపీఠం నిర్మాణానికి సంకల్పించారు. శివకుమార్ గౌడ్ పౌండర్ చైర్మన్ గా ఆధ్యాత్మికత కలిగిన 10 మంది సభ్యులతో శ్రీగురుపీఠం ట్రస్ట్ ఏర్పాటు చేశారు. గూడూరులో 2 కోట్లు రూపాయలకు పైగా విలువ చేసే తన 18 గుంటల పట్టా భూమిని శ్రీ గురుపీఠం పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. అందులో నూతనంగా శ్రీగురుపీఠం నిర్మాణానికి గుంటూరు శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ కరకమలములచే గత ఏడాది ఆగస్టు 8న అంగరంగ వైభవంగా శిలాన్యాసం చేసుకొని దాతల విరాళాలతో గుడి నిర్మాణం చేసారు.

**శ్రీ గురు పీఠంలో జలాధివాసం**

శ్రీ గురు పీఠంలో జూన్ 3న జరిగే శ్రీ గణేశ సహిత శ్రీ దతా త్రేయ మహాస్వామి, శ్రీ శ్రీపాద వల్లభలు, శ్రీ నృ సింహ సరస్వతి, శ్రీ మా ణిక్య ప్రభు, శ్రీ అక్కలకోట స్వామి సమర్థ, శ్రీ సాయి నాథ మహారాజ్ వారికి జలాదివాసం జరపడానికి కాకినాడ యానం నుంచి సముద్ర జలాలను, మానస సరోవరం నుంచి తెచ్చిన జలాలు, యమునోత్రి గంగోత్రి, త్రివేణి సంగమం, సరస్వతి పెష్కరాల జలాలు, మంత్రాలయం నుంచి తుంగభద్ర జలాలను, బీచుపల్లి నుంచి కృష్ణా నది జలాలను, బాసర నుంచి గోదావరి జలాలను, కుంభమేళాలనుంచి తెచ్చిన మహా కుంభమేళా పరమ పవిత్రమైన జలాలతో జలాధివాసము నిర్వహించబడుతుందని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ తెలిపారు.

**శ్రీ గురు పీఠం ట్రస్ట్**

గౌరవ సభ్యులు :: 2. శ్రీమతి రమాదేవి, 3. శ్రీ సూర్యం కుమార్ గౌడ్ 4. శ్రీ శ్రీనివాస్ గౌడ్ 5. శ్రీ వై రాజా రమణా గౌడ్ 6శ్రీ పబ్బ మహేష్ గుప్తా 7. శ్రీ మారెళ్ళ మోహన్రావు

8. శ్రీ నోముల హనుమంతు 9.శ్రీ రాజ్యం బిక్షపతి 10.శ్రీ శాస్తుల వామన్ శర్మ, పై ట్రస్టు గౌరవ సభ్యుల సహకారంతో శ్రీ గురు పీఠం ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేయడానికి ఏర్పాటు చేస్తున్నారు. అన్న సమారాధన. భక్తులు శ్రేయోభిలాషులు అందరూ ఈమహత్తర కార్యక్రమానికి విచ్చేసి దత్తగురువులు అయిన శ్రీదత్తాత్రేయ మహాస్వామి పరంపర గురువుల ఆశీస్సులు పొందాలని శ్రీగురుపీఠం సభ్యులు సవినయముగా ఆహ్వానిస్తున్నారు.

### తొర్రూర్ పట్టణ కేంద్రములో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సాక్ష్యం న్యూస్ జూన్ 02 తొర్రూరు ప్రతినిధి** 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు స్వపరిపాలనతో బంగారు తెలంగాణకు పునాది పడిన రోజు నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తొర్రూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ పతావిష్కరణ చేసి అందరికీ మిఠాయిలు పంచి శు భాకాంక్షలు తెలియజేశారు,అనంతరం అమరవీరుల స్థూపం వద్ద కొద్దిసేపు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల మాజీ జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, తొర్రూర్ మండల మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల ప్రదీప్ రెడ్డి, మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్ ,కుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు షామపూరి ఐలయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఈనెపల్లి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె అంకుష్, కాలు నాయక్, కర్నే నాగరాజు, రాయిశెట్టి ఉపేందర్, మయూరి వెంకన్న, పేర్ల జంపా, ధరావత్ జై సింగ్, తూర్పాటి రవి, భూసాని ఉప్పలయ్య, రాయిశెట్టి వెంకన్న, కళావతి, పల్లె సర్వయ్య, పులి వెంకన్న,ఖానాపురం మాజీ సర్పంచ్ సోమయ్య, వెంకటాపురం మాజీ సర్పంచ్ శ్రీలం లింగన్న గౌడ్, గుగులోతు శంకర్, తండ కృష్ణయ్య, గోసంగి భాస్కర్, దీకొండ బాలకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షుడు యర్రం రాజు, ఆవుల ఉ పేందర్, మారోజు నరేష్, పుట్ట మురళీకృష్ణ,గడ్డం సృష్టి రవి తదితరులు పాల్గొన్నారు.

### దివంగత సుక్క అర్చనకు

## ఘన నివాళులు అర్పించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





**సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 2...** లాలాపేట్ లో నివాసం ఉండే బిజెపి రాష్ట్ర నాయకులు సుక్క గణేష్ ముదిరాజ్ సోమవారం నివాసానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేరుకున్నారు. ఇటీవల సుక్క గణేష్ ముదిరాజ్ సతీమణి దివంగత సుక్క అర్చన మరణించిన తెలిసిందే. దీంతో సుక్క గణేష్ నివాసానికి చేరుకున్న మంత్రి దివంగత సుక్క అర్చన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం వారి కుటుంబ సభ్యుల తో ఆయన మాట్లాడారు.

### సికింద్రాబాద్ నియోజకవర్గంలో

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 2** ..జీహెచ్ఎంసీలో నిధులు లేక ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి ఆరోపించారు. లబస్తీ బాట కార్యక్రమంలో భాగంగా తార్నాక డివిజన్లో ఆయన జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ అధికారులతో కలిసి బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని కొన్ని అప్పటికప్పుడే పరిష్కరించగా కొన్నింటిని త్వరిత గతిన పరిష్కరించాలని సంభందిత అధికారులను మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాందారు. ఎక్కడ చూసినా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలే కనిపిస్తున్నాయన్నారు. అంతకు ముందు లాలాపేట ఇందిరానగర్, బి కాలనీలో మంత్రి కిషన్ రెడ్డి బస్తీ కార్యక్రమాల్లో జిహెచ్ఎంసి అధికారులు, జలమండలి అధికారులు విద్యుత్ అధికారులు, వలు విభాగాల అధికారులు కేంద్ర మంత్రి వెంట ఉండి ప్రజల ద్వారా వస్తున్న సమస్యలను నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో పౌర సేవలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు జిహెచ్ఎంసి అధికారులు సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం నాయకులు రాములు గుప్తా స్థానిక సమస్యలపై మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సర్కిల్ డిసి సుభాష్, జలమండలి డిజీఎం సరిత, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, మాజీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కన్వీనర్ కందడి నాగేశ్వర్ రెడ్డి, నాయకులు తార్నాక డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, వీరన్న, నాయకులు సుక్క గణేష్ ముదిరాజ్, పోచయ్య యాదవ్, వేణు యాదవ్, కనకట్ల హరి, యూ, శారద మల్లేష్, రామువర్మ, జమ్మికుంట వేణు, విద్యుత్ ఏ డి ఈ మహేష్ కుమార్, లాలాగూడ ఏఈ కిష్టయ్య, సికింద్రాబాద్ సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసిల్దార్ అరుణ, నాయకులు పి. బిక్షపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రమోద్, రామకృష్ణ ప్రకాష్ గౌడ్, మహిళా నాయకులు అనిత, పి.సత్యవతి,అనిత, మమత ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖుష్ మహల్ కోటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌ సింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా మంత్రి చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేసి అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు, ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. అంతకుముందు ఖిలా వరంగల్ మధ్యకోటలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించి. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి, ఎం ఎల్ సి లు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో బిజెపి రాష్ట్ర నాయకులు దివంగత అంపాల పద్మారెడ్డి సంస్మరణ సభ



**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 2....** నాచారం బీజేపీ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బీజేపీ నాచారం సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దివంగత అంపలా పద్మారెడ్డి సంస్మరణ సభ నాచారం ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. సంస్మరణ సభకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ ఈటల మాట్లాడుతూ పద్మారెడ్డి ఎంతో క్రమశిక్షణ గల కార్యకర్త, ప్రజలలో మంచి ఆదరణ కలిగిన నాయకులు అని, నాచారం డివిజన్ మంచి నాయకున్ని కోల్పోవడం, చాలా బాధాకరమన్నారు. అదేవిధంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేలు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవి నాయక్, జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శిల్పారెడ్డి, రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి, బాల్ చందర్, మంజుల వాణి, వరలక్ష్మి, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, గోపాల్ గౌడ్, మల్కా ప్రకాష్, కాటిపల్లి రవీందర్ రెడ్డి, రవికాంత్ , కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్, బి ఎస్ ఏ చైర్మన్ నల్ల రాధా కృష్ణ, నాచారం రెడ్డి సంగం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, ఎరుపుల నాగరాజు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్, ఫణింద్ర, సంతోష్ గుప్త, బీజేపీ నాయకులు గోనె శ్రీకాంత్,చిల్లా అశోక్, అంజి మాదిగ, యోగేశ్వర్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, దయానంద్ గౌడ్, వీర ప్రతాప్ రెడ్డి, నవీన్ గౌడ్, ఓరుగంటి వెంకటేష్, అభిషేక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, గోపి, ఆనంద కుమార్, సాయి గౌడ్, శ్రీమూర్తి నాగరాజు, బాలు, శేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి, రాజి రెడ్డి, అరుణ, సురేంద్ర, ప్రవీణ్, భాస్కర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు



హైదరాబాద్‌లోని ఓ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొంది ఆ ఇన్స్టిట్యూట్ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి గుర్తింపు సర్టిఫికెట్ అందుకుంటున్న దృశ్యం
(కొల్చారం సాక్ష్యం న్యూస్ జూన్ 2)

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 60 ఏళ్ల ఆశ నెరవేరిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు..ధర్మారపు వేణు




**సాక్ష్యం న్యూస్ జూన్ 02 దంతాలపల్లి ప్రతినిధి** బిఆర్ఎస్ పార్టీ దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అరవై ఏళ్లుగా తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు,స్వపరిపాలనతో బంగారు తెలంగాణకు పునాది పడిన రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బారాస పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా 60 ఏళ్ల ఆశ నెరవేరిన రోజు ఈరోజు నాలుగున్నర కోట్ల ప్రజల స్వప్నం సాకారం అయిన రోజు అని మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి, బారాస పార్టీ మండల యువజన అధ్యక్షులు వీరబోయిన కిషోర్, బారాస పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ అంకం సోమేశ్వర్. బారాస పార్టీ మండల నాయకులు నాగిరెడ్డి, వెంకటరెడ్డి, బారాస పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు తండా రాములు, రొయ్యల సురేష్,మద్దుల సుధాకర్ రెడ్డి, గుండ గాని యాకయ్య, మాజీ సర్పంచులు మాలోత్ వినోదా శీను, ధర్మారపు నాగయ్య, మాజీ ఎంపీటీసీలు దుబ్బాకల వెంకన్న, బారాస పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పాక ధర్మయ్య, మాజీ వార్డు సభ్యులు గంధసిరి వెంకన్న, బారాస పార్టీ ముఖ్య నాయకులు మంగి రామ్మూర్తి,రాచకొండ రామ్మూర్తి, చిరగాని సుధాకర్,చామకూరు వెంకన్న, బాధ నరసయ్య, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు యాకూబ్ శేఖర్,కృష్ణ, ధర్మారపు హరీష్, పిటి వెంకన్న, వెంకన్న, నరసయ్య, ఉప్పలయ్య, శ్రీనివాస్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఎగరవేసిన
జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ జూన్ 02** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ భరతమాత, తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, గాంధీజీ,అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు సమర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర గీత ఆలాపన చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరులను స్మరిస్తూ 2 నిముషాలు మౌనం పాటించి అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎప్పటికీ మర్చిపోలేని చరిత్ర ఎందరో యువకుల మహనీయుల ప్రాణ త్యాగాలతో ఏర్పడినది ఈ గొప్ప తెలంగాణ రాష్ట్రమన్నారు. ఆ పోరాటం ప్రజల ఐక్యతకు సాక్ష్యం తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని నిజం చేయాలన్న దృక్పథం జనసేన పార్టీకి ఎల్లపుడు ఉంది అని అన్నారు. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు అని మణికంఠ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ప్రతి సందర్భంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గళం విప్పారు. భవిష్యత్తులో జనసేన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతోంది అనడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు హన్మంత్, గౌడి బాలిరెడ్డి, రామన్ గౌడ్, శ్రీను, కార్యకర్తలు భీమేష్, శివ, శివలింగం, ఉమేష్, పర్శరాములు, నర్సిములు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో
## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– జాతీయ జెండా ఆవిష్కరించిన స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు



**గద్వాల సాక్ష్యం న్యూస్ జూన్ 02** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు జాతీయ పథకాన్ని ఎగరవేశారు. అనంతరం స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని,రాష్ట్ర సాధనకోసం 1969 నుండి పోరాటాన్ని ప్రారంభిస్తే 2014లో ఆ కల నెరవేరిందని,అంటే నాలుగు దశాబ్దాలకుపైగా పోరాట ఫలితమే ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థి విద్యార్థులకు పెన్స్ బహుమతిగా అందజేశారు.అనంతరం స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు జూన్ 6వ,తేదీ నుంచి 11 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడి బయట ఉన్న విద్యార్థి విద్యార్థులను తప్పకుండా గా బడిలోనే ఉండే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఏ యొక్క విద్యార్థిని కూడా పత్తి పొలాలకు పంపించకూడదని అన్నారు. కేటి దొడ్డి మండలంలో కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానం రిజల్ట్ వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. తోటి విద్యార్థులను అభినందించారు. రాబోయే విద్యా సంవత్సరంలో కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించి,ఈసారి గద్వాల్ జిల్లాలో కొండాపురం యొక్క పాఠశాల వినబడాలని తోటి విద్యార్థులకు సూచన చేశారు.పాఠశాల ఆవరణంలో అసంస్కృతిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఆదివారం సోషల్ మీడియాలో, దిన పత్రికలలో వచ్చినటువంటి వార్త పైనా తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఈసారి ఎవరిని కూడా వదలబోమని ఎస్పీ కి,ఎస్ఐ కి ఫిర్యాదు చేస్తామని మందుబాబులకు హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు సీ ఆర్ పి ఎఫ్ యుగంధర్ పాపయ్య ఉపాధ్యాయుల బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగం కానివ్వవద్దు

– మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి
– జాతీయ జెండాను ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ జూన్ 02** ఎందరో బలిదానాలు కేసీఆర్ పోరాటం ద్వారా సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగంకానీవద్దని మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం యాదవ్ నగర్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్లు కేసీఆర్ పాలనలో దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేయించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంది అని ఆయన తెలిపారు. అని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పదేండ్లు కేసీఆర్ కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారం కొచ్చి ఏడాదినరలో అని వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లడం జరిగిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టకుండా కలయాపన చేయడం జరుగుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ వాదులు అందరూ ఏకమై ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలను ఒక బిఆర్ఎస్ పార్టీ మాత్రమే నెరవేరుస్తుందని ఈ విషయాన్ని మనం ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తకు ఉందని అందుకు అనుగుణంగానే ప్రతి కార్యకర్త ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పి.నరసింహ గౌడ్, కె.రాజేష్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు ఏ.మహిపాల్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న హన్మంతు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆసిరెడ్డి,మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్, జగ్గాలి రాములు, మొగిలప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడిగండ్ల నర్సిరెడ్డి,జి నరసింహారెడ్డి, జుట్ల శంకర్,మామిళ్ళ అమ్రేష్,శివారెడ్డి,ఉప్పరి రఘు, సురేష్ ,వన్నెకారి రాజు,బండారి ఆనంద్,ఎలిగండ్ల బాలప్ప, మారుతి గౌడ్,పూజారి కురుమయ్య,తిరుపతయ్య, సాదిక్, సత్యనారాయణ గౌడ్,శ్రీధర్,కురువ నరసింహులు, అశోక్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రావణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ రెడ్డి, నరసింహయాదవ్,సత్య రెడ్డి,జయరాం రెడ్డి, మన్నన్,ఎన్.బి నాయుడు,అంజనేయులు,కృష్ణ యాదవ్,వెంకటేష్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ క్రికెట్‌కు హెన్రీచ్ క్లాసెన్ గుడ్ బై!

సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రీచ్ క్లాసెన్ ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో సోమవారం ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్న ఈరోజు తనకు బ్యాడ్ డే అని క్లాసెన్ పేర్కొన్నాడు. చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. సౌతాఫ్రికా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం తన కెరీర్‌లో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నాడు. ఈ జర్నీలో తనకు మద్దతుగా నిలిచిన బోర్డు, టీమ్ మేట్స్, ఫ్యాన్స్‌కు థాంక్స్ చెప్పాడు.కాగా, 33ఏళ్ల క్లాసెన్ ఆలస్యంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చాడు. 2018లో టీమ్‌ఇండియాపై వన్డేల్లో అరంగేట్రం చేశాడు. కేవలం ఏడేళ్లలోనే కెరీర్‌ను ముగించేశాడు. ఇప్పటివరకు క్లాసెన్ 4 టెస్టులు, 60 వన్డే, 58టీ20 మ్యాచ్‌ల్లో ఆడాడు. టెస్టుల్లో 104, వన్డేల్లో 2141 పరుగులు, టీ20ల్లో 1000 పరుగులు చేశాడు. వన్డేల్లో 4 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

అంతర్జాతీయ క్రికెట్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన క్లాసెన్, ఐపీఎల్‌లో తన మార్క్ చూపించాడు. 2018లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్ డెబ్యూ ఆడాడు. ఆ తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మారాడు. అతడిని సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ రూ.23 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది. ఆరెంజ్ ఆర్మీలో క్లాసెన్ దూకుడైన ఆటతీరుతో అలరిస్తున్నాడు. 49 మ్యాచ్‌ల్లో 169.73 స్ట్రైక్ రేట్‌తో 1480 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉండడం విశేషం.మరోవైపు, సోమవారమే ఆస్ట్రేలియా క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియాలో అనౌన్స్ చేశాడు. ఇకపై టీ20, టెస్టుల్లో కొనసాగనున్నట్లు చెప్పాడు. ఒకేరోజు గంటల వ్యవధిలో ఇద్దరు ఆటగాళ్లు రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల ఫ్యాన్స్ నిరాశ చెందుతున్నారు. 33ఏళ్లకే రిటైర్మెంట్ ఇవ్వడంతో షాక్‌కు గురవుతున్నారు. ఈ సీజన్‌లోనూ క్లాసెన్ అద్భుతంగా రాణించాడు. పలు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 13 ఇన్నింగ్స్‌ల్లో 172.70 స్ట్రైక్ రేట్‌తో 487 పరుగులు చేశాడు. ఇందులో 25 సిక్స్‌లు బాదడం విశేషం. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పినా, క్లాసెన్ ఐపీఎల్‌లో కొనసాగనున్నాడు.



## చరిత్ర సృష్టించిన శ్రేయస్ అయ్యర్!

పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మూడు వేర్వేరు జట్లను ఫైనల్ చేర్చిన తొలి కెప్టెన్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఫైనల్‌కు అర్హత సాధించిన పంజాబ్.. మంగళవారం జరిగే టైటిల్ ఫైట్‌లో మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో తలపడనుంది.ఐపీఎల్ 2020 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథ్యం వహించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును టాప్ ప్లేస్‌లో నిలిపడమే కాకుండా ఫైనల్‌కు తీసుకెళ్లాడు. గతేడాది కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఆ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లడమే కాకుండా టైటిల్ కూడా అందించాడు. తాజాగా పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో మరే కెప్టెన్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. శ్రేయస్ అయ్యర్ సూపర్ కెప్టెన్సీతో 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ చేరడమే కాకుండా ఫైనల్‌కు కూడా అర్హత సాధించింది. ఫైనల్లో విజయం సాధిస్తే పంజాబ్ కింగ్స్ తొలి టైటిల్‌ను ముద్దాడనుంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో పంజాబ్ ఫైనల్ చేరడం ఇది రెండోసారి మాత్రమే. 2014లో ఆ జట్టు ఫైనల్ చేరినా కేకేఆర్ చేతిలో ఓటమిపాలైంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 203 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), తిలక్ వర్మ(29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44)లతో పాటు నమన్ ధీర్(18 బంతుల్లో 7 ఫోర్లతో 37) రాణించారు. పంజాబ్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ రెండు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్, మార్కస్ స్టోయినీస్, విజయ్‌కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు. అనంతరం పంజాబ్ కింగ్స్ 19 ఓవర్లలో 207 పరుగులు చేసి గెలుపొందింది. శ్రేయస్ అయ్యర్‌తో పాటు నెహాల్ వధేరా(29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48), జోష్ ఇంగ్లీస్(21 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38) రాణించారు. ముంబై బౌలర్లలో అశ్వని కుమార్ రెండు వికెట్లు తీయగా.. ట్రెంట్ బౌల్ట్, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ పడగొట్టారు.

## బీసీసీఐ కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా!

బీసీసీఐ అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా వచ్చే నెలలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ మరికొద్ది రోజుల్లో 70వ పడిలోకి అడుగుపెడుతున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం, 70 ఏళ్లు నిండిన వ్యక్తి పదవి నుంచి తప్పుకోవాలి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా సెప్టెంబరులో జరిగే బోర్డు వార్షిక సమావేశం వరకు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారు. తర్వాత ఆయన పూర్తిస్థాయి అధ్యక్షుడిగా పోటీ పడే అవకాశం ఉంది. 2022లో సౌరవ్ గంగూలీ స్థానంలో బోర్డు అధ్యక్షుడిగా నియమితులైన బిన్నీ రోజర్, జూలై 19కి 70 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. ప్రస్తుతం 65 ఏళ్ల శుక్లా బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు. 2020 నుంచి ఆయన ఆ పదవిలోనే కొనసాగుతున్నారు. సెప్టెంబర్‌లో జరిగే బోర్డు వార్షిక సమావేశం వరకు క్రియాశీల బీసీసీఐ చీఫ్‌గా ఉండనున్నారు.కాగా, రోజర్ బిన్నీ గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున




రాజ్యసభ ఎంపీగా విధులు నిర్వర్తించారు. గతంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఛైర్మన్‌గా పనిచేశారు. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగానూ ఉన్నారు.కపిల్ దేవ్ నాయకత్వంలో 1983లో ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో ఐసీసీ ప్రపంచ కప్ గెలిచిన భారత అండర్- 19 టీమ్‌కు కోచ్‌గా పనిచేశారు. 2022 అక్టోబర్‌లో రోజర్ %దీజజ×% 36వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన అధ్యక్షుడిగా ఉన్న కాలంలో టీమ్‌ఇండియా 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గింది.ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ఐపీఎల్ తరహాలో మహిళల ఫ్రాంచైజ్ క్రికెట్ లీగ్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఆటగాళ్లకు మెరుగైన ప్రోత్సాహకాలు, జీతం అందిచడంలో కృషి చేశారు. ఆటగాళ్లు డొమెస్టిక్ టోర్నమెంట్లలో పాల్గొనేలా చేయడం ద్వారా దేశీయ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం వంటివి ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే జరిగాయి.

## రిటైర్మెంట్ ప్రకటించిన గ్లెన్ మ్యాక్స్‌వెల్

ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్, వరల్డ్‌కప్ హీరో గ్లెన్ మ్యాక్స్‌వెల్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. వన్డే ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ మేరకు తన నిర్ణయాన్ని సోమవారం వెల్లడించాడు. స్వార్థం కోసం ఆడడం తనకు అవసరం లేదన్నాడు. ఇకపై టీ20, టెస్టు ఫార్మాట్‌లో కొనసాగుతానని చెప్పాడు. వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌కు ప్రిపేర్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు.

'2027 వన్డే వరల్డ్‌కప్ గురించి సెలక్టర్లతో మాట్లాడాను. ఆ టోర్నీలో ఆడుతానని అనుకోవడం లేదని చెప్పా. అందుకే నా స్థానంలో ఇంకెవరికైనా అవకాశం ఇవ్వడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని చెప్పాను. ఇప్పట్నుంచి జట్టులో ఉంటేనే, వరల్డ్‌కప్ వరకు నిలదొక్కుకోవడానికి సమయం దొరుకుతుంది. నాలో ఆట మిగిలి ఉన్నంతవరకు నేను రిటైర్మెంట్ అయ్యేది లేదని గతంలో చెప్పాను. కానీ, నా స్వార్థం కోసం ఒకటి, రెండు సిరీస్‌లు ఆడలేను. 2027 వన్డే వరల్డ్ కప్ కోసం జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నాను' అని మ్యాక్స్‌వెల్ వివరించాడు.కాగా, 2012లో మ్యాక్స్‌వెల్ అఫ్ఘానిస్థాన్‌పై వన్డేల్లో అరంగేట్రం చేశాడు. దాదాపు 13ఏళ్లు ఆసీస్ జట్టులో కీలక ప్లేయర్‌గా కొనసాగాడు. 2015, 2023 వన్డే వరల్డ్ కప్ నెగ్గిన ఆసీస్ జట్టులో మ్యాక్స్‌వెల్ సభ్యుడు. ఇక ఇప్పటివరకు 149 వన్డేల్లో ఆసీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 33.81 సగటుతో 3990 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరోవైపు బౌలింగ్‌లోనూ మ్యాక్స్‌వెల్ ఆకట్టుకున్నాడు. ఆఫ్ స్పిన్‌తో 77 వికెట్లు పడగొట్టాడు. ఫీల్డింగ్‌లో 91 క్యాచ్‌లు పట్టాడు.ఇక వన్డేల్లో మ్యాక్సీ డబుల్ సెంచరీ సైతం సాధించాడు. 2023 వరల్డ్‌కప్‌లో అఫ్గాన్‌పై ద్విశతకం నమోదు చేశాడు. దీంతో ఛేజింగ్‌లో డబుల్ సెంచరీ బాదిన తొలి ఆటగాడిగా రికార్డ్ సృష్టించాడు. ప్రస్తుత ఐపీఎల్‌లో మ్యాక్సీ పంజాబ్ కింగ్స్ జట్టులో ఉన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో చివరి వన్డే ఆడాడు.



## శశాంక్ సింగ్‌పై శ్రేయస్ అయ్యర్ ఆగ్రహం

పంజాబ్ కింగ్స్ రెండో క్వాలిఫైర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు దూసుకుపోయింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 87 పరుగుల విజయవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు, అయితే మ్యాచ్ తర్వాత అతను చాలా కూల్‌గా ఉ



న్నట్టు కనిపించాడు కానీ అయ్యర్ తన జట్టు సభ్యుడు శశాంక్ సింగ్ పై మాత్రం చాలా కోపంగా ప్రదర్శించాడు, మ్యాచ్ ముగిసిన తర్వాత అతన్ని తిట్టాడు, కోపంగా ఏదో చెప్పాడు. చేతులు కలపకుండా వెళ్ళిపోయాడు.

నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ క్వాలిఫైర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పంజాబ్ కింగ్స్ ముందు 204 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. పంజాబ్ 19 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో %ఖూా% చరిత్రలో రెండవసారి ఫైనల్‌కు చేరుకుంది. శ్రేయస్ అయ్యర్ తన కెప్టెన్సీలో 3 వేర్వేరు జట్లను ఫైనల్‌కు చేర్చిన తొలి కెప్టెన్ అయ్యాడు. పంజాబ్ లీగ్ దశను పాయింట్ల పట్టికలో నంబర్-1 స్థానంలో ముగించింది. వాస్తవానికి శశాంక్ సింగ్ బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు, పంజాబ్ మ్యాచ్‌ను గెలవడానికి చాలా క్లోజ్‌గా ఉంది. కానీ శశాంక్ 17వ ఓవర్‌లో 2 పరుగులు చేసి రన్ అవుట్ అయ్యాడు. ఆ సమయంలో పంజాబ్‌కు గెలవడానికి 21 బంతుల్లో 35 పరుగులు అవసరం. శశాంక్ వేగంగా పరుగెత్తలేదు, అందుకే అయ్యర్ ఆ సమయంలో చాలా కోపంగా ఉన్నాడు. ఎందుకంటే దీని తర్వాత మరో వికెట్ పడితే పంజాబ్ ఒత్తిడిలో పడే అవకాశం ఉంది.మ్యాచ్ ముగిసిన తర్వాత శశాంక్ అయ్యర్ ముందుకు వచ్చినప్పుడు అతని కోపం బయటపడింది. వీడియోలో శ్రేయస్ ఏదో తిడుతున్న విషయం కూడా వీడియోలో కనిపిస్తోంది. అతను కోపంగా అతనితో మాట్లాడాడు. శశాంక్ ఆ సమయంలో తలదించుకొని వెళ్ళిపోయాడు, ఇద్దరూ చేతులు కూడా కలపలేదు. శశాంక్ ఈ సీజన్‌లో 13 ఇన్నింగ్స్‌లో 145.95 స్ట్రైక్ రేట్‌తో 289 పరుగులు చేశాడు. ఇందులో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.ఇప్పుడు పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నరేంద్ర మోదీ స్టేడియంలో జూన్ 3న టైటిల్ పోరు జరగనుంది. రెండు జట్లు తమ తొలి %ఖూా% ట్రోఫీని గెలవాలనే ఉద్దేశ్యంతో బరిలోకి దిగుతాయి. ఈ సీజన్‌లో రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌లు జరిగాయి, 2లో %=జదీ% 1లో పంజాబ్ గెలిచింది. అయితే మూడు మ్యాచ్‌లలో లక్ష్యాన్ని ఛేదించిన జట్టే గెలిచింది.

## మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్

ఐపీఎల్ 2025 రెండో క్వాలిఫయర్ మ్యాచ్ ఒక థ్రిల్లర్ సినిమా కంటే తక్కువేం కాదు. వర్షం కారణంగా రాత్రి 9.45 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ముగిసింది. పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ చాలా ఉత్కంఠభరితంగా సాగింది. అయితే పంజాబ్ కింగ్స్ ఐదు సార్లు ఛాంపియన్స్ అయిన ముంబై ఇండియన్స్‌ను ఓడించడంలో విజయవంతమైంది. ఈ మ్యాచ్‌లో అత్యధిక స్కోరు సాధించారు. రెండు ఇన్నింగ్స్‌లలో 400 కంటే ఎక్కువ పరుగులు వచ్చాయి. పంజాబ్ 19 ఓవర్లలో 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. పంజాబ్ కింగ్స్ గెలవడానికి 8 ఓవర్లలో 95 పరుగులు అవసరం. పంజాబ్ ఇన్నింగ్స్‌లోని 13వ ఓవర్‌ను ముంబై ఇండియన్స్ జట్టుకు చెందిన రీస్ టోప్లీ బౌలింగ్ చేశాడు. ఈ ఓవర్ మ్యాచ్ టర్నింగ్ పాయింట్‌గా మారింది. శ్రేయస్ అయ్యర్ ఆ ఓవర్‌లోని రెండు, మూడు, నాల్గవ బంతుల్లో వరుసగా హ్యాట్రిక్ సిక్సర్లు బాదాడు. ఈ ఓవర్లో మొత్తం 19 పరుగులు వచ్చాయి. ఇక్కడి నుంచి మ్యాచ్ నెమ్మదిగా పంజాబ్ వైపు మొగ్గు చూపడం ప్రారంభించింది. 4వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన జట్టు కోసం కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. 204 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రేయస్ అయ్యర్ కీలక పాత్ర పోషించాడు. శ్రేయస్ అయ్యర్ 212.20 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 41 బంతుల్లో 87 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్‌కు సాటి ఎవరూ లేరు. ముంబై బౌలర్లు అతనితో పోరాడుతూ కనిపించారు.పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ 2025లో ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ ఆర్సీబీతో పంజాబ్ తలపడనుంది. పంజాబ్ కింగ్స్ రెండో సారి ఐపీఎల్ ఫైనల్‌కు చేరుకుంది. 2014లో ముందుగా పంజాబ్ కింగ్స్ ఫైనల్ ఆడింది. అక్కడ పంజాబ్ కేకేఆర్‌పై ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. 2014లోనే పంజాబ్ చివరిసారిగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది.



## ముంబై ఇండియన్స్ ఓటమికి బ్యాటింగ్‌లో విఫలమే..



ఐపీఎల్ 2025లో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరిగిన రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టును చిత్తు చేసి పంజాబ్ కింగ్స్ ఫైనల్ చేరింది. పంజాబ్ కింగ్స్ జట్టు ముందుగా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా.. ముంబై ఇండియన్స్ జట్టు బ్యాటింగ్ చేసింది. ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ ముందు 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(41 బంతుల్లో 87), నేహాల్ వధేరా(29 బంతుల్లో 48) దంచికొట్టడంతో పంజాబ్ జట్టు విజయాన్ని సాధించింది. ఈ క్రమంలో పంజాబ్ జట్టు 11 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ఫైనల్‌కు చేరింది. జూన్ 3న ఆర్సీబీ, పంజాబ్ జట్ల మధ్య ఐపీఎల్ ఫైనల్ జరగనుంది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ముంబై ఇండియన్స్ బౌలర్లను ఊచకోత కోశాడు. శ్రేయస్ అయ్యర్ కేవలం 41 బంతుల్లోనే 87 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. శ్రేయస్ తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. రీస్ టోప్లీ వేసిన 13వ ఓవర్‌లో శ్రేయస్ అయ్యర్ హ్యాట్రిక్ సిక్స్‌లు బాదాడు. నెహాల్ వధేరా కూడా పోటాపడి బౌండరీలు బాదడంతో పంజాబ్ స్కోర్ పరుగెత్తింది.

ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పంజాబ్ ఇన్నింగ్స్ ప్రారంభంలో కాస్త ఒత్తిడి తీసుకొచ్చింది.

72 పరుగులకే 3 వికెట్లు పడిపోయాడు. కానీ అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(87), నేహాల్ వధేరా(48) దంచికొట్టడంతో ముంబై చేతులెత్తేయాల్సి వచ్చింది. పరుగుల వరద పారుతుండడంతో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా చేతులెత్తేశాడు. ఈ క్రమంలో విజయం పంజాబ్ జట్టును వరించింది.ముంబై స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ ఈ కీలక మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ జట్టుపై 81 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడిన రోహిత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ హిట్ మ్యాన్ క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో ఆ ఆశలపై నీళ్లు చల్లాడు. కేవలం 8 పరుగులకే రోహిత్ శర్మ ఔట్ కావడంతో ముంబై జట్టు కాస్త ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది.ఈ కీలక మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్ల ముందు ముంబై స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తేలిపోయాడు. జస్‌ప్రీత్ తన 4 ఓవర్లలో ఒక్క వికెట్ తీయకపోగా.. ఎక్కువగా పరుగులు సమర్పించుకున్నాడు. పంజాబ్ స్టార్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ బుమ్రా ఒకే ఓవర్లో 20 పరుగులు రాబట్టాడు.ఈ కీలక మ్యాచ్‌లో ముంబై స్టార్ బౌలర్ అశ్వనీ కుమార్ ప్రియాన్ష్ ఆర్య, నేహాల్ వధేరా వంటి రెండు కీలక వికెట్లను పడగొట్టాడు. కానీ చివరి ఓవర్లలో అశ్వనీ కుమార్ తడబడ్డాడు. ఒత్తిడిలో ఎక్కువ పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది. తన 4 ఓవర్లలో 55 పరుగులు ఇచ్చాడు.ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్‌లో చాలా పెద్ద తప్పు చేశాడు. ఎంతో అనుభవజ్ఞుడైన, కంట్రోల్డ్‌గా బౌలింగ్ చేసిన మిచెల్ శాంట్నర్‌కు కేవలం రెండు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసే అవకాశం ఇచ్చాడు. మిగతా రెండు ఓవర్లు కూడా అవకాశం ఇచ్చి ఉంటే పంజాబ్ ను కాస్త కట్టడి చేయడంతో పాటు వికెట్లు కూడా తీసేవాడు.

## 'పెళ్లి పుస్తకం' నుంచి 'షష్టిపూర్తి' వరకు ఏ నటుడికి దక్కని సినిమా జర్నీ నాకు దక్కింది

– విజయోత్సవ వేడుకలో నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్

నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ మీద రూపేశ్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ



దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలైంది. ప్రస్తుతం ఈ మూవీకి మంచి ఆదరణ లభిస్తోంది. థియేటర్లలో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుండటంతో సోమవారం నాడు కల్చరల్ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

డా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ .. "షష్టిపూర్తి' అనేది కల్చరల్ బ్లాక్ బస్టర్ కాదు.. కల్ట్ బ్లాక్ బస్టర్. 'పెళ్లి పుస్తకం' నుంచి 'షష్టిపూర్తి' వరకు ఏ నటుడికి దక్కని సినిమా జర్నీ నాకు దక్కింది. మీడియా, ఆడియెన్స్ వల్లే మా 'షష్టిపూర్తి' చిత్రం ఈ స్థాయి వరకు వచ్చింది. థియేటర్లో అందరూ చూసి ఏడ్చేస్తున్నారంటేనే మేం సక్సెస్ అయినట్టు. 'లేడీస్ టైలర్'లో నేను చాలా అల్లరి చేశాను. 'ఆ నలుగురు' చూసి నన్ను రఘురాం అని అన్నారు. అదే పాత్ర తాలుకా గొప్పదనం. మన కంటే మన పాత్రలే గుర్తుంటాయి అన్న ఎన్టీ రామారావు గారు చెబుతుంటారు. పవన్ ప్రభ నా మీద కథ రాసుకున్నారు. 'లేడీస్ టైలర్' తరువాత అర్చనను మళ్లీ ఇంత వరకు చూడలేదు. మాతో ఇలాంటి ఓ గొప్ప కథను, సినిమాను పవన్ ప్రభ చెప్పారు. కొడుకు కథ చెబుతూనే తల్లిదండ్రుల గురించి అద్భుతంగా చూపించారు. పవన్ కుమార్ అనే పేరుని అమ్మ చనిపోయాక ఆ పేరుని మార్చుకుని పవన్ ప్రభ అని పేరుగా పెట్టుకున్నారు. అమ్మ మీద అంత ప్రేమ ఉంది కాబట్టే ఇంత మంచి కథను రాసుకున్నారు.. అదే ఇప్పుడు కల్ట్ సినిమాగా మారింది. నాకు 'షష్టిపూర్తి' చేసి తల్లిదండ్రుల్ని ఎలా చూసుకోవాలి.. ఎంతలా గౌరవించాలో, ప్రేమించాలో చూపించారు. ఇలాంటి చిత్రాలెన్నో ఇంకా రావాలి. విజయ వాహినీ, ఏవీఎం స్టూడియో వంటి ఎన్నో గొప్ప ప్రొడక్షన్ కంపెనీల్లో పని చేసిన అనుభవంతో నిర్మాతగా రూపేశ్ గొప్ప స్థాయికి వెళ్తాడని చెబుతున్నాను. ఇలాంటి అద్భుతమైన పాత్రలు నా చివరి శ్వాస వరకు చేయాలని కోరుకుంటూనే ఉంటున్నాను. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

హీరో, నిర్మాత రూపేశ్ మాట్లాడుతూ .. "షష్టిపూర్తి'ని ఇంతలా సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్, మీడియాకు థాంక్స్. ఈ మూవీని థియేటర్లో చూస్తేనే మంచి ఫీలింగ్ వస్తుంది. ఇళయరాజా గారి మ్యూజిక్, తోట తరణి గారి సెట్స్‌ను బిగ్ స్క్రీన్‌లో చూస్తేనే ఆ ఫీలింగ్ వస్తుంది. కొత్త వారు చేసిన పాత్రల్ని కూడా ఆడియెన్స్ గుర్తు పెట్టుకుంటున్నారు. ఫ్యామిలీతో ఈ సినిమాను అందరూ చూడండి. ఈ రోజు ఇళయరాజా గారి పుట్టిన రోజు. మా టీం తరుపున ఆయనకు బర్త్ డే విషెస్ చెబుతున్నాం. రాజేంద్ర ప్రసాద్ గారు లేకపోతే ఈ చిత్రం లేదు. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారి సహకారంతోనే ఈ చిత్రంలో నటించాను. నా నటనకు మెచ్చుకుంటున్నారంటే వారే కారణం. పవన్ ప్రభ నాకు మంచి స్నేహితుడు. క్లైమాక్స్ చూసి చాలా మంది ఏడ్చేస్తున్నారు. మా సినిమాను చూడని వారంతా చూడండి. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ .. "షష్టిపూర్తి'కి మంచి రివ్యూలు వచ్చాయి. మౌత్ టాక్‌తో మా సినిమా ముందుకు వెళ్తోంది. కుటుంబ విలువలు, ప్రేమ అనేది ప్రతీ ఒక్కరిలో ఉంటాయి. వాటినే నమ్ముకుని ఈ సినిమాను తీశాను. ఫస్ట్ హాఫ్‌లో రాజేంద్ర ప్రసాద్, అర్చన గార్ల నిడివి తక్కువ ఉందనే కంప్లైంట్ నా వరకు వచ్చింది. ఇది తల్లిదండ్రులతో పాటుగా ఓ కొడుకు కథ. మా సినిమాను అందరూ మెచ్చుకుంటున్నారు. మా చిత్రానికి మీడియా ఎంతగానో సపోర్ట్ అందిస్తోంది. ఇంకా చూడని వాళ్లంతా సినిమాను చూడండి. అందరికీ నచ్చుతుంది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరిస్తే మా లాంటి దర్శకులు, రూపేశ్ లాంటి నిర్మాతలు ఇంకా ముందుకు వస్తారు' అని అన్నారు.

లిరిసిస్ట్ చైతన్య ప్రసాద్ మాట్లాడుతూ .. "షష్టిపూర్తి' చిత్రానికి సంబంధించిన ఇది సక్సెస్ మీట్ కాదు. ఇంతలా ఆదరిస్తున్న ప్రేక్షకులు, మీడియాకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు పెట్టిన సభ. ఈ చిత్రం అద్భుతమైన ఓ ప్రయాణం. ఈ మూవీని చూసిన వారంతా గొప్పగా చెబుతున్నారు. ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యామని అంతా చెబుతున్నారు. పవన్ ప్రభ అద్భుతంగా కథను రాసుకున్నారు. పవన్ ప్రభ కన్న కలలను నిర్మాత, హీరో రూపేశ్ నిజం చేశారు. ఇలాంటి ఓ నిర్మాతను ఇంత వరకు నేను చూడలేదు. ఆయనకు ఎంతో భవిష్యత్తు ఉంది. రాజేంద్ర ప్రసాద్ గారు మన అందరికీ దక్కిన ఆస్తి. ఆయన అద్భుతంగా నటించారు. ఇందులో అర్చన గారు, రాజేంద్ర ప్రసాద్ గారు విశ్వరూపం చూపించారు' అని అన్నారు.

కెమెరామెన్ రామ్ మాట్లాడుతూ .. "షష్టిపూర్తి' లాంటి మంచి చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులు, మీడియాకి థాంక్స్. 'అయ్యారే' తరువాత మళ్లీ ఇన్నేళ్లకు రాజేంద్ర ప్రసాద్ గారితో పని చేసే అవకాశం వచ్చింది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. ఈ సక్సెస్ మీట్‌లో సినిమాలో నటించిన ఆర్టిస్టులు లతా, శ్వేతా, రూహి, అనుపమ, మహిరెడ్డి తదితరులు మాట్లాడారు.

## థియేటర్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను నాశనం చేస్తున్నది ఆ నలుగురే, గద్దర్ అవార్డ్స్ లో తెలంగాణ వారికి అన్యాయం జరిగింది

– టీఎఫ్ సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్

తెలుగు చిత్ర పరిశ్రమలో మొదలైన థియేటర్స్ సమస్యకు ఇండస్ట్రీలోని ఆ నలుగురే కారణం అన్నారు టీఎఫ్ సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్. ఆ నలుగురే తమ స్వార్థంతో



థియేటర్స్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన చెప్పారు. ఎఫ్ డీసీ ఛైర్మన్ అధికారాలను దిల్ రాజు దుర్వినియోగం చేశారని, గద్దర్ అవార్డ్స్ లో తెలంగాణ కళాకారులకు, సాంకేతిక నిపుణులకు అన్యాయం జరిగిందని రామకృష్ణ గౌడ్ అన్నారు. ఈ రోజు టీఎఫ్ సీసీ కార్యాలయంలో రామకృష్ణ గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – నేను 92లో ఇండస్ట్రీకి వచ్చాను. శివాజీ రాజాతో అల్లరి పెళ్లాం అనే మూవీ నిర్మించాను. అప్పటి నుంచి నిర్మాతగా, దర్శకుడిగా, డిస్ట్రిబ్యూటర్ గా కొనసాగుతున్నాను. 2002 వరకు థియేటర్స్ లో పర్సెంటేజీ సిస్టమ్ ఉండేది. ఆ తర్వాత ఇండస్ట్రీలో సురేష్ బాబు లాంటి కొందరు తమ స్వార్థంతో రెంట్ సిస్టమ్ మొదలుపెట్టారు. ఆ తర్వాత అల్లు అరవింద్, దిల్ రాజు, ఏషియన్ సునీల్ లాంటి వాళ్లు సురేష్ బాబు బాటలోనే నడిచి మొత్తం థియేటర్స్ ను తమ కబంధ హస్తాల్లో పెట్టుకున్నారు. మొత్తం 1500 థియేటర్స్ లో 300 థియేటర్స్ మాత్రమే ఓనర్స్ రన్ చేస్తున్నారు. మిగతా 1200 థియేటర్స్ ను వీళ్లే లీజ్ కు తీసుకుని రెంట్ మీద నడుపుతున్నారు. మరికొన్నింటికి మెయింటనెన్స్ ఇచ్చి తీసుకున్నారు. దాంతో ఒకప్పుడు తెలంగాణలో 150 మంది డిస్ట్రిబ్యూటర్స్ ఉంటే ఇప్పుడు వేళ్లమీద లెక్కపెట్టేంత మందే మిగిలారు. ఏపీలోనూ పరిస్థితి అలాగే ఉంది. పర్సెంటేజీ సిస్టమ్ పెట్టాలని మేము నిరాహార దీక్ష చేశాం. ఇప్పుడు పవన్ కల్యాణ్ ను విమర్శిస్తున్న ఆర్ నారాయణమూర్తి మా దీక్ష దగ్గరకు అలా వచ్చి ఇలా వెళ్లేవాడు. ఏపీలో థియేటర్స్ వ్యవస్థ ప్రక్షాళనకు పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చర్యలను అభినందిస్తున్నాం. పవన్ కళ్యాణ్ గారికి మా తెలంగాణా ఫిల్మ్ ఛాంబర్ నుండి పూర్తి సహకారం ఉంటుంది. పవన్ కళ్యాణ్ గారి మాదిరిగానే తెలంగాణ లోనూ ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్టాలి. థియేటర్స్ లో తినుబండారాల రేట్స్ అధికంగా ఉండి సామాన్యుడు థియేటర్స్ కు వెళ్లలేక పోతున్నాడు. ఓటీటీలో చూద్దాంలే అనుకుంటున్నాడు. థియేటర్స్ కు కంటెంట్ ఇచ్చే డిజిటల్ ప్రొవైడర్స్ రెంట్ అధికంగా ఉంటోంది. 50 థియేటర్స్ లో సినిమా రిలీజ్ చేస్తే 5 లక్షలు కట్టాల్సి వస్తోంది. దీనికి తోడు ట్యాక్స్ కూడా కట్టాల్సివస్తోంది. ఒకప్పుడు పర్సెంటేజీ వల్ల డిస్ట్రిబ్యూటర్స్ అంతా బాగుపడ్డారు. ఈరోజు నష్టాలు వస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం థియేటర్స్ వ్యవస్థ బాగు కోసం మన సినిమాటోగ్రఫీ మంత్రివర్యుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలి. అలాగే గద్దర్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం అవార్డ్స్ ఇవ్వడం సంతోషకరం. అయితే తెలంగాణ అవార్డ్స్ జ్యూరీకి మురళీ మోహన్, జయసుధను ఛైర్మన్స్ గా పెట్టడం ఏంటో అర్థం కాలేదు. తెలంగాణ అవార్డ్స్ లో తెలంగాణ వారికి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. దిల్ రాజు ఎఫ్ డీసీ ఛైర్మన్ గా తన అధికారాలను దుర్వినియోగం చేశాడు. తన వాళ్లకే అవార్డ్స్ ఇచ్చుకున్నాడు. కమిటీ ఉన్నవాళ్ల సినిమాలకు అవార్డ్స్ ఇవ్వకూడదనే నిబంధనలు కూడా పాటించలేదు. థియేటర్స్ బంద్ ఇష్యూలోనూ దిల్ రాజు ప్రమేయం ఉంది అన్నారు.


టీఎఫ్ సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, హీరో కిరణ్ మాట్లాడుతూ – అవార్డ్స్ ఉండేది మాలాంటి యువ ఔత్సాహిక నటులను ప్రోత్సహించేందుకు. గద్దర్ అవార్డ్స్ లో తెలంగాణకు చెందిన నాలాంటి ఆర్టిస్టులకు ప్రోత్సాహం లభిస్తుందని ఆశించాం. కానీ మమ్మల్ని నిరుత్సాహరిచారు. నేను తెలుగులో 20 చిత్రాల్లో నటించా, తమిళంలో రెండు సినిమాలు చేశా. ఆ రెండు చిత్రాలకే నాకు ఒక అవార్డ్ వచ్చింది. తెలుగులో చేసిన మూవీస్ కు ప్రైవేట్ సంస్థల అవార్డ్స్ వచ్చాయి గానీ ప్రభుత్వం ఇచ్చిన గద్దర్ అవార్డ్స్ లో మాలాంటి ప్రతిభ గల కొత్త వారిని మర్చిపోయారు. ప్రభుత్వం గద్దర్ పేరుతో ఇచ్చిన ఈ అవార్డ్స్ విషయంలో మరోసారి పునసమీక్ష చేసుకోవాలి అన్నారు.

తెలంగాణ డైరెక్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రమేష్ నాయుడు మాట్లాడుతూ – వినోద పరిశ్రమ అయిన ఫిలిం ఇండస్ట్రీలో కొందరు రాజకీయాలు చేస్తున్నారు. గద్దర్ అవార్డ్స్ లో తెలంగాణ నటీనటులు, సాంకేతిక నిపుణులకు అన్యాయం జరిగింది. ప్రతిభ ఉన్న ఏపీ వారికి కూడా అవార్డ్స్ ఇవ్వండి, కానీ తెలంగాణ స్థానిక నటీనటులను, సాంకేతిక నిపుణులను విస్మరించారు. రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయాక కూడా టీఎఫ్ సీసీని అధికారికంగా గుర్తించడం లేదు. ప్రభుత్వం సినిమా పరిశ్రమలో జరుగుతున్న ఇలాంటి వాటిపై దృష్టిసారించి చర్యలు తీసుకోవాలి అన్నారు.

తెలంగాణ రైటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ అమృత్ గౌడ్ మాట్లాడుతూ – దిల్ రాజు తన సొంత అవార్డ్స్ లా గద్దర్ అవార్డ్స్ విషయంలో వ్యవహరించారు. తన ఇంటి సినిమాలకు, కమిటీ మెంబర్స్ సినిమాలకు అవార్డ్స్ ఇచ్చారు. దిల్ రాజు తన తప్పును సవరించుకుని మరోసారి అవార్డ్స్ ప్రకటించాలి. తెలంగాణ స్థానిక కళాకారులకు ప్రాధాన్యమివ్వాలి. ప్రజాధనంతో అందిస్తున్న గద్దర్ అవార్డ్స్ ను దుర్వినియోగం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం. అన్నారు.

## 'రానా నాయుడు సీజన్ 2'లో నాగ నాయుడు పాత్ర గురించి చెప్పిన వెంకటేష్ దగ్గుబాటి

'రానా నాయుడు సీజన్ 2'లో నాగ నాయుడుగా వెంకటేష్ దగ్గుబాటి తిరిగి వచ్చారు. కానీ వెంకటేష్, నాగ



నాయుడుకి చాలా తేడా ఉంటుంది. నాగ నాయుడు స్వార్థపరుడు, నియమాలను ఉల్లంఘిస్తుంటాడు. కానీ నిజ జీవితంలో వెంకటేష్ మాత్రం ఇలాంటి వాటన్నంటికీ దూరంగా ఉంటారు. నాగ నాయుడు కుటుంబం కోసం ఎంతటి వరకు అయినా వెళ్తాడు, చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తాడు.. అదే అతన్ని మనం గుర్తు పెట్టుకునేలా చేస్తుంది. తాను పోషించిన పాత్ర గురించి వెంకటేష్ మాట్లాడుతూ.. 'నాగ నాయుడు పాత్రని మనం ఊహించలేం. ఎప్పుడు ఏం చేస్తాడో చెప్పలేం. కానీ అతను తన కుటుంబం కోసం ప్రాణం ఇస్తాడు. అదే నాకు కనెక్ట్ అయిన పాయింట్. నిజ జీవితంలో నాకు ఆ పాత్రకు ఉన్న కనెక్షన్ అదే. మేమిద్దరం మా కుటుంబాలను ప్రేమిస్తాము.. కానీ అక్కడే ఎంతో తేడా ఉంటుంది. నా పాత్ర ఎలా ఉంటుందో ఊహించగలరు. కానీ నాగ ఎప్పుడు ఏం చేస్తాడో ఎవ్వరూ ఊహించలేరు.నాగకి డ్రామా అంటే ఎక్కువగా ఇష్టం. నాకు మైండ్ గేమ్స్ ఆడటం ఇష్టం ఉండదు. నేను ఆడను. కానీ నాగ అలాంటి ఆటల్లో ఆశ్చర్య పరుస్తుంటాడు. అతను ఏమి ఆలోచిస్తుంటాడో మనకు తెలియదు.. అస్సలు ఊహించలేం.. ఈ సారి అభిమానుల్ని మరింతగా ఆకట్టుకునేలా ఈ పాత్ర ఉంటుంది' అని అన్నారు. రానా నాయుడు సీజన్ 2 మొత్తం యాక్షన్, డ్రామాతో నిండి ఉంటుంది. నాగ నాయుడు 2.0 పూర్తి స్థాయి ధమాకాను సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. రానా నాయుడు సీజన్ 2 జూన్ 13 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే.

## కమల్ హాసన్, శింబు, మణిరత్నం హైలీ యాంటిసిపేటెడ్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్ లైఫ్' నుంచి 'విశ్వద నాయక' సాంగ్ రిలీజ్

యూనివర్సల్ హీరో కమల్ హాసన్, లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్ లైఫ్' జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలోని శింబు, అశోక్ సెల్వన్, త్రిష కృష్ణన్, అభిరామి కీలక పాత్రలు పోషిస్తున్నారు. AR రెహమాన్ సంగీతం అందించారు.



ఈ సినిమాలో ఇప్పటివరకు విడుదలైన మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు, ఫోర్త్ సింగిల్ – విశ్వద నాయక సాంగ్ ని విడుదల చేశారు. ఇది సినిమాలోని కమల్ హాసన్ పాత్రని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. రెహమాన్ పవర్ ఫుల్ ఆర్కెస్ట్రేషన్ తో అద్భుతమైన ట్రాక్‌ను అందించారు. లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్, కమల్ హాసన్ క్యారెక్టర్ నేచర్, అభిరామి, త్రిష పాత్రలలోని డైనమిక్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రశాంత్ వెంకట్ రాసిన ర్యాప్ పాటకు మరో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. అలెగ్జాండ్రా జాయ్ వండర్ ఫుల్ వోకల్స్ ఎమోషన్ ని నావిగేట్ చేస్తూ... AR అమీన్ ర్యాప్ ఎనర్జీని మరింతగా పెంచింది. విజువల్ ఈ పాటలో కమల్ హాసన్ డిఫరెంట్ అవతార్స్ లో కనిపించడం అదిరిపోయింది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రేష్ట్ మూవీస్ ఎన్ సుధాకర్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా విడుదల చేయనున్నారు.

## బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ, "కలర్ ఫొటో", "బేబి" మేకర్స్ కాంబో క్రేజీ మూవీ "చెన్నై లవ్ స్టోరీ" టైటిల్, గ్లింప్స్ రిలీజ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫొటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీకి "చెన్నై లవ్ స్టోరీ" టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్ తో పాటు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలవుతుందని చెబుతూ సాగిన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్ లో హీరో కిరణ్ అబ్బవరం ఫ్రెష్ లుక్ లో కనిపిస్తున్నారు. శ్రీ గౌరి ప్రియ స్క్రీన్ ప్రెజెన్స్



ఇంప్రెస్ చేసింది. సముద్రపు ఒడ్డున ఈ జంట ఫస్ట్ లవ్, బెస్ట్ లవ్ గురించి మాట్లాడుకున్న సంభాషణ ఆసక్తికరంగా, ఆలోచింపజేసేలా సాగింది. 'తొలి ప్రేమకు మరణం లేదు' అనే "బేబి" సినిమాలోని ఫేమస్ డైలాగ్ ను హీరోయిన్ చెబుతూ తొలిప్రేమే గొప్పదని అంటుంది. అందుకు హీరో స్పందిస్తూ 'తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలవుతుంది..' అని సమాధానం చెబుతాడు. అంతం వరకు అనంతమై సాగే ఈ జీవితంలో తొలి ప్రేమ ఒక మజిలీ మాత్రమేనని, అదే తుది కాదనే కాన్సెప్ట్ ను ఈ గ్లింప్స్ ద్వారా మేకర్స్ అందంగా తెలియజేశారు. ఈ గ్లింప్స్ కు 'తొలి ప్రేమే తోపు కాదే తోపు కాదే..' అంటూ మెలొడీ బ్రహ్మ మణిశర్మ బ్యూటిఫుల్ బీజీఎం సాంగ్ కంపోజ్ చేశారు.

## స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, నీరజా కోన, టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 'తెలుసు కదా' అక్టోబర్ 17, 2025న రిలీజ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ వేగంగా సాగుతోంది. సిద్ధు



జొన్నలగడ్డ సరసన రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు.మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. అక్టోబర్ 17, 2025న సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ ప్రీ దీపావళి ధమాకాతో దీపావళి మరింత సందడిగా మారబోతోంది. ఈ చిత్రం హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించబోతోంది.రిలీజ్ డేట్ పోస్టర్ విజువల్ ఫీస్ట్ లా వుంది. ప్రేక్షకులను తెలుసు కదా వరల్డ్ లోకి తీసుకెళ్ళింది. అనౌన్స్ మెంట్ వీడియో కూడా ఆసక్తికరంగా వుంది. హీరో ఇద్దరు హీరోయిన్స్ మధ్య చిక్కుకునే కాన్ఫ్లిక్ట్ ని ప్రజెంట్ చేస్తోంది.దర్శకురాలు నీరజ కోన తన మొదటి చిత్రంతో తెలుగు సినిమాకు ఒక కొత్త వాయిస్ ని అందిస్తున్నారు. ఇది మనసుని తాకేలా, ఊహించని మలుపులతో నిండిన కథగా వుండబోతోంది. న్యూ జనరేషన్ నిర్మాత కృతి ప్రసాద్ ఈ చిత్రం కథా చర్చల నుంచే డైరెక్టర్ తో దగ్గరగా కలిసి పనిచేశారు. స్క్రిప్ట్ నుండి మౌంటింగ్, ఎగ్జిక్యూషన్ దాకా ప్రతి దశలో కొలాబరేట్ అయ్యారు.

సిద్ధు జొన్నలగడ్డ తన సిగ్నేచర్ స్క్రీన్ ప్రజెన్స్, ఎనర్జీతో న్యూ ఏజ్ హీరోగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉండేలా, జీవంతో నిండిన పాత్రలో ఆకట్టుకోనున్నారు.

ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనుభవజ్ఞులైన టెక్నికల్ టీం పని చేస్తోంది. సినిమాటోగ్రఫీని జ్ఞాన శేఖర్ బాబా నిర్వహిస్తున్నారు, స్టార్ కంపోజర్ థమన్ ఎస్. సంగీతం సమకూర్చారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పని చేస్తున్నారు.

## మరో 'మంజమల్ బాయ్స్' ఈ "డేంజర్ బాయ్స్"

"దండుపాళ్యం – కేజీఎఫ్ – కాంతారా" కోవలో తెలుగులోనూ సంచలనం సృష్టించే చిత్రం "డేంజర్ బాయ్స్"

కన్నడలో అనూహ్య విజయం సాధించి వసూళ్ల వర్షం కురిపించిన "అపాయవీడి హెచ్చరిక" చిత్రం "డేంజర్ బాయ్స్" పేరుతో తెలుగు ప్రేక్షకులను సైతం ఉర్రూతలూగించేందుకు సన్నద్ధమవుతోంది. ప్రముఖ దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రి–రిలీజ్ వేడుక హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా నిర్వహించారు!!



తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ "డేంజర్ బాయ్స్" ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా... టీజర్ ను ప్రముఖ దర్శకనిర్మాత డాక్టర్ లయన్ సాయివెంకట్, పాటలను ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ సత్యవర్ధన్ విడుదల చేశారు. ట్రైలర్ ను తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం బెంగళూర్ నుంచి మొత్తం చిత్రబృందం హైదరాబాద్ రావడం విశేషం!! "దండుపాళ్యం, కేజీఎఫ్ కాంతారా" చిత్రాల కోవలో... కన్నడలో అనూహ్య విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించడం ఖాయమని అతిథులు పేర్కొన్నారు. ఈ ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే... ఈ చిత్రం మరో "మంజమల్ బాయ్స్" అవుతుందనిపిస్తోందని వారు తెలిపారు. యశశ్విని క్రియేషన్స్ – గీతా ఫిలిమ్స్ పతాకలపై శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో... వి.జి.మంజునాథ్ – పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన – దర్శకత్వం: అభిజిత్ తీర్థహళ్లి. వికాస్ ఉత్తయ్య, రాధా భగవతి, అశ్విన్ హసన్, రాఘవ్ కొడబాద్రి, మిథున్ తీర్థహళ్లి ముఖ్య తారాగణంగా కన్నడలో విజయ దుందుభి మ్రోగించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ కి సంగీత దర్శకుడు – ఛాయాగ్రాహకుడు ఒక్కరే కావడం గమనార్హం. సునాద్ గౌతమ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ "డేంజర్ బాయ్స్" చిత్ర సంచలన విజయంలో సముచిత పాత్ర పోషించాయి!!

ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు శ్రీరంగం సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగులో కన్నడ కంటే పెద్ద విజయాన్ని అందుకోవడం ఖాయమని పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని తెలుగులో అత్యంత భారీ స్థాయిలో విడుదల చేస్తున్న శ్రీరంగం సతీష్ కి చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. ఈ చిత్రానికి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నామని, దాన్ని ఏకకాలంలో కన్నడ – తెలుగులో తెరకెక్కిస్తామని ఈ సందర్భంగా ఈ వేదికపై ప్రకటించారు!!

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756